మస్నూన్ హజ్-ఉమ్రా

సంకలనం

ముహమ్మద్ ఇక్బాల్ కైలాని

ప్రకాశకులు

హదీస్ పబ్లికేషన్స్

హైదరాబాద్, ఎ.పి. ఇండియా

Masnoon Haj-Umrah (Telugu)

Written by:
Muhammed Iqbal Kailani
Translated by:
Hafiz Badrul Islam

All Rights Reserved with publishers

First Edition : November, 2004
Copies : 2000
Price : 20/-

Published by:
Hadith Publications,
Hyderabad. A.P. India.

Copies can be had from:

Hadith Publications
C/o. S. Abdul Wahid
H.No. 8-4-549/314,
Netaji Nagar,
Erragadda,
Hyderabad-18.

H.Md. Abdul Rawoof Umari
B1/79, Westrn Colony,
Sri Sailam Dam East,
Kurnool Dist. - 518102.
Ph: 08524-285290.
Cell: 9440291282.

https://teluguislam.net

విషయసూచిక

ముందుమాట ... VII
హజ్ విధింపు ... 1
హజ్ ఉమ్రాల గొప్పదనం ... 1
హజ్ ప్రాముఖ్యత ... 3
హజ్‌యాత్ర నియమాలు ... 4
మీఖాత్‌కు సంబంధించిన విషయాలు ... 6
ఇహ్రామ్ రకాలు ... 13
ఇహ్రామ్‌కు సంబంధించిన విషయాలు ... 17
ఇహ్రామ్ స్థితిలో ధర్మసమ్మతమైన
విషయాలు ... 24
ఇహ్రామ్ స్థితిలో చేయకూడని పనులు ... 27
ఫిద్‌యా ఆదేశాలు ... 30
తల్బియా వివరాలు ... 33
తవాఫ్ రకాలు ... 40
సయీకి సంబంధించిన విషయాలు ... 58
సయీకి సంబంధించి సున్నత్ ద్వారా
రుజువుకాని విషయాలు ... 65
హజ్‌యాత్రికుడు తప్పనిసరిగా
ఎన్ని సయీలు చేయాలి? ... 66
హజ్‌దినాలు జుల్‌హిజ్జా 8వ తేదీ,

https://teluguislam.net

తర్వియా దినపు వివరాలు	...	68
జుల్‌హిజ్జ్ 9వ తేదికి (అరఫారోజు) విషయాలు	...	71
జుల్‌హిజ్జ్ 9వ తేది (మజ్దలఫా రాత్రి)కి సంబంధించిన విషయాలు	...	78
జుల్‌హిజ్జా 10వ తేది ముఖ్యాంశాలు	...	83
జమ్రె అఖబాకు రాళ్లు కొట్టడం	...	85
ఖుర్బానీ	...	91
తల గొరిగించటం, వెంట్రుకలు కత్తిరించటం	...	95
తవాఫె జియారత్	...	99
తవాఫె విదా	...	104
స్త్రీల హజ్‌యాత్ర	...	105
పిల్లల హజ్	...	108
ఇతరుల తరపున హజ్ చేయటం	...	110
మస్నూన్ దుఆలు	...	114
స్థూలంగా హజ్ యాత్ర ఆదేశాలు	...	139
ఉమ్రా మస్నూన్ విధానం	...	144
హజ్జె తమత్తూ మస్నూన్ విధానం	...	148
హజ్జ్ ఇఫ్రాద్ మస్నూన్ విధానం	...	152
హజ్జెఖిరాన్ మస్నూన్ విధానం	...	153
మస్జిదె నబవీ సందర్శనం	...	154

https://teluguislam.net

وَلِلّٰهِ عَلَى النَّاسِ حِجُّ الْبَيْتِ
مَنِ اسْتَطَاعَ اِلَيْهِ سَبِيْلًا ؕ
آل عمران ۹۷

ప్రజలపై అల్లాహ్‌కు
ఉన్న హక్కు ఏమిటంటే
ఈ గృహానికి వెళ్ళే శక్తిగలవారు
దాని హజ్‌ను విధిగా చెయ్యాలి.

(ఆలి ఇమ్రాన్: 97)

https://teluguislam.net

ముందు మాట

ప్రియ పాఠకులారా !

ఇస్లాం ధర్మ మూలాధారాలైన ఐదు ఆరాధనల్లో హజ్ కూడా ఒకటి. స్తోమత గల ప్రతి ముస్లిం జీవితంలో ఒకసారి హజ్ చేయటం విధి. కనుక జీవితంలో ఒకే ఒకసారి నెరవేర్చబడే ఈ విధి దైవప్రవక్త (సల్లం) విధానం ప్రకారం నెరవేరటం కోసం దీని నిర్వహణలో పూర్తి జాగ్రత్తను పాటించటం, దాన్ని సున్నత్ ప్రకారం నెరవేర్చటం ఎంతైనా అవసరం. అల్లాహ్ సమక్షంలో సున్నత్ విధానమే ఆమోద యోగ్యమైనది. దానినే 'హజ్జెమబ్రూర్' అని పేర్కొనటం జరిగింది. చూడబోతే హజ్ విషయం మీద చిన్న పెద్ద పుస్తకాలు అసంఖ్యాకంగా ఉన్నాయి. కాని చాలా పుస్తకాలు అనవసరమైన వివరణలతో పాటు కల్పిత విషయాలు, పెద్ద పెద్ద దుఆలతో నిండి ఉన్నాయి. దాని మూలంగా చాలామంది మస్నూన్ పద్ధతి ప్రకారం హజ్ యాత్ర చేసే భాగ్యానికి నోచుకోలేకపోతున్నారు. హజ్ చేసినప్పటికీ సున్నత్‌కు విరుద్ధంగా ఉండటం మూలంగా అది స్వీకృతిని పొంద లేకపోతుంది. అదీగాక చాలామందికి జీవితంలో ఒకే ఒక్కసారి మాత్రమే ఆ అవకాశం లభిస్తుంది.

https://teluguislam.net

ప్రామాణికమైన హదీసుల ఆధారాలతో, సులభమైన అందరికీ అర్థమయ్యే భాషలో, విలక్షణమైన శైలిలో ముహమ్మద్ ఇక్బాల్ కైలానీగారి సంకలన పుస్తకం "కితాబుల్ హజ్జి వల్ ఉమ్రా" హదీస్ పబ్లికేషన్స్ తరఫున ప్రచురించ బడింది. అల్‌హమ్దు లిల్లాహ్ దానికి మంచి ఆదరణ కూడా లభించింది. కాని హజ్ యాత్రలో ప్రతి చోటుకీ పెద్ద పుస్తకాన్ని వెంట తీసుకెళ్ళటం కష్టమైన పని. అందుకని "కితాబుల్ హజ్జి వల్ ఉమ్రా"నే సంక్షిప్తం చేసి చిన్న సైజులో ప్రచురించటం జరుగుతోంది. దైవం తలిస్తే ఈ ప్రయత్నం ద్వారా జన సామాన్యానికి గొప్ప ప్రయోజనం కలుగుతుందని ఆశిస్తున్నాం.

ఈ పుస్తకంలో కూడా హదీసులతో పాటు వాటి ప్రమాణాలను కూడా మాతృపుస్తకం ఆధారంగా పేర్కొనటం జరిగింది. అంశాల వరుసక్రమం ఇవ్వబడింది. ఇందులో కేవలం సహీహ్, హసన్ కోవలకు చెందిన హదీసులు మాత్రమే ఉన్నాయి. జయీఫ్ హదీసులు లేకుండా ఉండటానికి ఎంతో జాగ్రత్త తీసుకోవటం జరిగింది. ఈ పుస్తకంలోని సుగుణాలన్ని అల్లాహ్ కృపవల్ల జరిగినవి. లోపాలు మాత్రం మా స్వయంకృతాలు. పోతే ఈ పుస్తకంలో ఏ అంశం చివర్లోనయినా దాని ఆధారం లేకపోతే ఆ విషయాన్ని మేము అల్లాహ్ వైపుకు మరలిస్తున్నాము. అల్లాహ్ మా ఈ కృషి మీద ఆమోద ముద్రవేయాలనీ దైవప్రవక్త

https://teluguislam.net

విధానం ప్రకారం ఆచరించబడిన హజ్-ఉమ్రా యాత్రలను ఆమోదించాలని కోరుకుంటున్నాం. (ఆమీన్)

విషయాలను ఇంకా విపులంగా తెలుసుకోగోరే వారు మాత్ర పుస్తకాన్ని సంప్రదించగలరు. అందులో హదీసు మూలం, అనువాదం, ఆధారాలు అన్నీ పేర్కొనబడ్డాయి.

హదీసు ప్రచురణల పరంపరలో "కితాబుల్ హజ్జి వల్ ఉమ్రా" పుస్తకం పదవది. ఈ పరంపరలోని పుస్తకాలన్నిటిలో సహీహ్ మరియు హసన్ హదీసులు తప్ప జయీఫ్ హదీసు ఒక్కటి కూడా రాకుండా ఉండటానికి పూర్తి జాగ్రత్తలు తీసుకోవటం జరిగింది.

హజ్ ఉమ్రా యాత్రలకు బయలుదేరే స్త్రీ పురుషులు హజ్ ఉమ్రా విధులను మస్నూన్ పద్ధతి ప్రకారం నెరవేర్చటం కోసం ఈ పుస్తకాన్ని తప్పకుండా చదవాలనీ, హజ్ చేస్తున్నప్పుడు తమ ప్రార్థనల్లో ఈ సంస్థకు సహాయ పడుతున్న వారందరినీ గుర్తుంచుకోవాలని అభ్యర్థిస్తున్నాం.

- హాఫిజ్. ముహమ్మద్ అబ్దుర్రవూఫ్ ఉమరీ

23, రమజాన్ 1425

https://teluguislam.net

హజ్ విధింపు

1వ అంశం : ఇస్లాం మూల స్తంభాల్లో హజ్ కూడా ఒకటి. (బుఖారీ)

2వ అంశం : జీవితంలో (కనీసం) ఒకసారి హజ్ చేయటం విధి.

హజ్ ఉమ్రాల గొప్పదనం

శం : హజ్జె మబ్రూర్ నెరవేర్చినవాడు స్వర్గనివాసి అవుతాడు. (బుఖారీ-ముస్లిం)

4వ అంశం : సున్నత్ ప్రకారం హజ్ యాత్ర చేస్తే గతంలో జరిగిన పాపాలన్నీ క్షమించబడతాయి. (బుఖారీ)

5వ అంశం : వెనువెంటనే హజ్ ఉమ్రాలు చేస్తే అవసరాలు తీరుతాయి. దారిద్ర్యం దూరమయి పోతుంది. (ఇబ్నెమాజా- సహీహ్)

6వ అంశం : దైవంపై విశ్వాసం, దైవమార్గంలో పోరాటం (జిహాద్) తర్వాత అన్నిటికంటే శ్రేష్ఠమైన ఆచరణ హజ్. (బుఖారీ-ముస్లిం)

https://teluguislam.net

7వ అంశం : దేవుడు హజ్జ్ ఉమ్రాలు చేసే వారి ప్రార్థనల్ని అంగీకరిస్తాడు. (ఇబ్నెమాజా - హసన్)

8వ అంశం : రమజాన్‌లో ఉమ్రా చేస్తే హజ్ చేసినంత పుణ్యం లభిస్తుంది.(అబూదావూద్ - హసన్)

9వ అంశం : రమజాన్‌లో ఉమ్రా చేస్తే దైవప్రవక్త వెంట హజ్ చేసినంత పుణ్యం లభిస్తుంది.

(అబూదావూద్ - హసన్)

గమనిక : రమజాన్‌లో చేసే ఉమ్రాకు హజ్ చేసినంత పుణ్యం లభిస్తుందని ఒక హదీసులో ఉంది. మరో హదీసులో రమజాన్‌లో చేసే ఉమ్రాకు దైవప్రవక్త వెంట హజ్ చేసినంత పుణ్యం లభిస్తుందని ఉంది. పుణ్యంలోని ఈ తేడా ఉమ్రా చేసేవాని సంకల్పం మీద, అతని చిత్తశుద్ధి మీద, దైవప్రవక్త విధానానుసరణ పట్ల అతనికున్న ఆసక్తి మీద ఆధారపడి ఉంటుంది.

10వ అంశం : హజ్ లేక ఉమ్రా చేసే ఉద్దేశ్యంతో బయలు దేరిన యాత్రికులు తాము తలపెట్టిన

https://teluguislam.net

కార్యాన్ని నెరవేర్చకుండా మార్గమధ్యం లోనే మరణించినా వారికి ఆ హజ్ లేక ఉమ్రా. పుణ్యం లభిస్తుంది. (బైహఖీ – మిష్కాత్)

11వ అంశం : ఇహ్రామ్ దీక్షలో ఉండగా మరణించిన హజ్ లేక ఉమ్రా యాత్రికుడు ప్రళయదినాన తల్బియా పఠిస్తూ లేస్తాడు.

(నసాయి-సహీ)

హజ్ ప్రాముఖ్యత

12వ అంశం : వనరులు ఉండి కూడా హజ్ చేయనివాడు ముస్లిం కాడు.(సయీద్ ఫిస్సునన్-హసన్)

13వ అంశం : వనరులు సమకూరిన తర్వాత హజ్ నెరవేర్చటంలో ఆలస్యం చేయకూడదు.

(ఇబ్నెమాజా-హసన్)

14వ అంశం : చనిపోయిన వ్యక్తి హజ్ చేయటం విధి అయి ఉంటే అతని తరఫున అతని వారసులు హజ్ విధిని నెరవేర్చాలి.

(బుఖారీ, నసాయి)

https://teluguislam.net

హజ్ యాత్ర నియమాలు

15వ అంశం : ధనవంతుడు, స్వేచ్ఛాపరుడు, తెలివిగలవాడు అయిన ప్రతి ముస్లిం స్త్రీ, పురుషులు హజ్ చేయటం విధి.

(అబూదావూద్, తబ్రానీ, దారెఖుత్నీ సహీ)

16వ అంశం : హజ్ కోసం చేసే ప్రయాణంలో స్త్రీ వెంట అతని భర్త గాని లేక మహ్రమ్ బంధువు గాని (తండ్రి, సోదరుడు, కుమారుడు, బాబాయి, మామయ్య మొదలగువారు) ఎవరయినా ఉండాలి.

(ముస్లిం, ఫిక్‌హుస్సున్నహ్)

గమనిక : ఈ క్రింద పేర్కొనబడిన స్త్రీ బంధువుల్ని వివాహమాడటం నిషిద్ధం.

● తల్లి, అమ్మమ్మ, నాయనమ్మ (సొంతవారైనా లేక సవతి వరుసవారైనా) ● కూతురు, మనుమరాలు (సొంత లేక సవతి వరుసవారయినా) ● అక్కా చెల్లెళ్లు (సొంత లేక

సవతి వరుస వారయినా) ● మేనత్త (సొంత లేక సవతి వారయినా) ● చిన్నమ్మ పెద్దమ్మలు (సొంత లేక సవతి వారయినా) ● అన్నాదమ్ముల కుమార్తెలు (సొంత లేక సవతి అన్నాదమ్ముల కుమార్తెలయినా సరే) ● పాల వరుస తల్లి ● పాలవరుస అక్కా చెల్లెళ్లు (సొంత తల్లి పాలు తాగిన వారయినా లేక తాము పాలు తాగిన దాదీ దగ్గర పాలు తాగిన వారయినా) ● పిల్లనిచ్చిన అత్త ● కొడుకుల, మనవళ్ల భార్యలు.

17వ అంశం : మార్గంలో ఎలాంటి బెడద లేకుండా మార్గం సురక్షితంగా ఉండటం. ప్రభుత్వం తరపు నుండి ఆంక్షలు లేకుండా ఉండటం. ఈ రెండూ కూడా హజ్ షరతులుగానే పరిగణించ బడతాయి.

(ఇబ్నెమాజా - హసన్)

18వ అంశం : స్త్రీ తన భర్త మరణానంతరం ఇద్దత్ గడువులో ఉండకూడదన్నది కూడా హజ్ ప్రయాణానికి ఒక నియమం.

(ముఅత్తా ఇమామ్ మాలిక్)

(భర్త మరణానంతరం స్త్రీ ఇద్దత్ గడువు నాలుగు నెలల పదిరోజుల వరకు ఉంటుంది).

https://teluguislam.net

మీఖాత్‌కు సంబంధించిన విషయాలు

19వ అంశం : మీఖాత్ రెండు రకాలు

1) ప్రాదేశిక మీఖాత్ : అంటే హజ్ లేక ఉమ్రా యాత్రికులు ఇహ్రామ్ దీక్షబూనే ప్రదేశాలు.

2) కాలపరమైన మీఖాత్ : హజ్ నెరవేర్చవలసిన వ్యవధి.

1. ప్రాదేశిక మీఖాత్

20వ అంశం : బయటి నుంచి వచ్చేవారికి ఈ క్రింద పేర్కొనబడినవి మీఖాత్ ప్రదేశాలు -

- మదీనావాసులకు లేక ఆ దారిగుండా వచ్చే వారికి "జుల్ హులైఫా" (కొత్తపేరు బీరె అలీ) మీఖాత్ ప్రదేశం.
- సిరియావాసులకు, ఆ దారిగుండా వచ్చే వారికి (ఉదా:- ఈజిప్టు, లిబియా, జజాయిర్, మొరాకో మొదలగు దేశాలవాసులకు) 'హుజ్‌ఫా' మీఖాత్ ప్రదేశం.
- నజ్ద్‌వాసులకు, ఆ దారిగుండా వచ్చేవారికి (ఉదా:- బహ్రైన్, దమ్మామ్, రియాద్ మొదలగు దేశాల వారందరికి) 'ఖర్నుల్ మనాజిల్' (కొత్తపేరు సైలుల్ కబీర్) మీఖాత్ ప్రదేశం.

https://teluguislam.net

- ఎమన్‌వాసులకు, ఆ దారిగుండా వచ్చేవారికి (ఉదా:- పాకిస్తాన్, హిందూస్తాన్, బంగ్లాదేశ్ మొదలగు దేశాల వారందరికి) "యలమ్‌లమ్" (కొత్తపేరు సాదియా) మీఖాత్ ప్రదేశం.
- ఇరాక్‌వాసులకు, ఆ దారిగుండా వచ్చే వారికి 'జాతె ఇరఖ్' మీఖాత్ ప్రదేశం. (నసాయి-సహీ)

21వ అంశం : మక్కాలో, మక్కా మరియు మీఖాత్ ప్రదేశం మధ్యలో స్థిర నివాసమేర్పరచుకున్న స్థానికులు, అక్కడ తాత్కాలికంగా బస చేసిన బయటి యాత్రికులు ఇరువురూ తాము బసచేసిన చోటు నుంచే ఇహ్రామ్ దీక్ష బూనాలి. (ముస్లిం)

గమనికలు : 1) హరమ్‌వాసులు (అంటే హరమ్ పరిధుల్లో నివసిస్తున్నవారు) మరియు హిల్‌వాసులు (హరమ్ పరిధుల వెలుపల మీఖాత్ పరిధుల్లో నివసిస్తున్నవారు) కూడా మక్కా-మీఖాత్ మధ్యలో నివసించేవారి క్రిందికి వస్తారు.

2) ఉద్యోగ నిమిత్తం వెళ్ళి మీఖాత్ పరిధిలోపల స్థిరపడిన పరదేశస్థులు కూడా అక్కడ చిరకాలంగా నివసిస్తూ వస్తున్న స్థానికుల మాదిరిగానే పరిగణించబడతారు.

https://teluguislam.net

3) జద్దా మరియు మక్కా నగరం మధ్య ఏ మీఖాత్ ప్రదేశమూ లేదు. కనుక బయటి నుంచి హజ్ లేక ఉమ్రా కోసం వచ్చే యాత్రికులు జద్దా చేరుకొని ఇహ్రామ్ దీక్షబూనటం సమంజసం కాదు. ఖతర్, కువైట్, దమ్మామ్, రియాద్ మొదలగు ప్రాంతాల నుంచి కార్లో వెళ్ళేవారు. 'ఖర్నుల్ మనాజిల్ లేక సైలుల్ కబీర్' (తాయెఫ్ మరియు మక్కాల మధ్య నున్న మీఖాత్) ప్రాంతం చేరుకోగానే ఇహ్రామ్ దీక్ష బూనాలి. విమానం ద్వారా జద్దా చేరుకొని అక్కడి నుంచి మక్కా వెళ్ళాలనుకునేవారు తమ నగరం లేక తమ దేశం నుంచే ఇహ్రామ్ దీక్షబూనాలి. అయితే. మీఖాత్ ప్రాంతం చేరుకోగానే సంకల్పం చేసుకొని తల్బియా పఠించాలి.

4) హైద్రాబాద్ మరియు చైన్నై నుంచి వాయు మార్గం ద్వారా ఎక్కడా ఆగకుండా ప్రయాణిస్తే జద్దాకు సుమారు ఆరు గంటలు పడుతుంది. విమానం ఆకాశానికి ఎగిరిన 51/2 గంటలకు మీఖాత్ ప్రాంతానికి చేరుకుంటుందీ. అక్కడి నుంచి జద్దాకు అరగంట ప్రయాణమే మిగిలుంటుంది. విమాన సిబ్బందిని అడిగితే మీఖాత్ ప్రాంతం ఎప్పుడొస్తుందో వారయినా చెబుతారు.

https://teluguislam.net

ముందుగానే ఇహ్రామ్ ధరించి విమానం ఎక్కి కూర్చొని మీఖాత్ చేరుకోగానే నియ్యత్ చేసుకోవాలి, తల్బియా పఠించాలి. దైవప్రవక్త సున్నతు, అభిలషణీయమైన విధానం ఇదే!

5) హజ్ యాత్రికుల కోసం ప్రత్యేకించబడిన విమానాల్లో మీఖాత్ ప్రాంతం దగ్గరకు రాగానే ఇహ్రామ్ దీక్షబూన దలచుకునేవారు దీక్ష బూనవచ్చునని ప్రకటించటం జరుగుతుంది. అదే సాధారణ విమానాల్లోనయితే ముందుగానే విమాన సిబ్బందికి చెప్పి ఉంచాలి. అప్పుడు వారు మీఖాత్ ప్రాంతం దగ్గరికొచ్చిందనే విషయం మనకు తెలియజేస్తారు.

6) జిద్దాలో నివసించే స్థానికులు హజ్, ఉమ్రా యాత్రలకు వెళ్ళదలిస్తే వారు జిద్దా నుంచే ఇహ్రామ్ దీక్షబూనాలి.

7) సౌదీ అరేబియాలోని ఏదయినా నగరం నుంచి లేక ఇతర దేశాల నుంచి వృత్తి సంబంధమైన పనుల నిమిత్తమో లేక తాత్కాలికమైన విధుల్ని నిర్వర్తించటం కోసమో వెళ్ళి పని పూర్తయిన తర్వాత ఉమ్రా చేయాలనుకునేవారు జిద్దా నుండే ఇహ్రామ్ దీక్షబూనాలి.

https://teluguislam.net

22వ అంశం : హరమ్ పరిధుల్లో తాత్కాలికంగా బస చేసినవారు అంటే బయటి యాత్రికులు ఉమ్రా కొరకు దీక్షబూనవలసిన అవసరం ఏర్పడితే వారు హరమ్ పరిధుల నుంచి బయటికి అంటే హిల్ ప్రాంతంలోని ఏదైనా ప్రదేశానికి – ఉదాహరణకు తన్యీమ్‌కు గాని లేక జియిర్రానాకు గాని వెళ్ళి ఇహ్రామ్ దీక్షబూనాలి. *(బుఖారీ, ఇబ్నెఖుజైమా)*

(1) తన్యీమ్ మరియు జియిర్రానహ్ మీఖాత్‌లు కావు. అవి హరమ్ పరిధులకు బయట మాక్కాకు అతి సమీపంలో ఉన్న రెండు వేర్వేరు ప్రాంతాలు. తన్యీమ్ జిద్దా వైపు, జియిర్రానహ్ తాయిఫ్ వైపు ఉంది. (2) విదేశాల నుంచి లేక సౌదీ అరేబియాలోని ఏదైనా నగరం నుంచి పని మీదనో లేక తాత్కాలిక డ్యూటీ కోసమో మక్కా వచ్చేవారు ఆ పని లేక డ్యూటీ ముగించుకున్న తర్వాత ఉమ్రా చేయాలనుకుంటే వారు తిరిగి తన్యీమ్ లేక జియిర్రానహ్ వెళ్ళి ఇహ్రామ్ దీక్ష బూనవలసి ఉంటుంది. (3) హరమ్ పరిధుల్లో స్థిర నివాసముంటున్న స్థానికులు తమ నివాస స్థలాల నుంచే ఉమ్రా దీక్ష బూనవచ్చు. (4) మక్కా నగరంలో పనిచేసే విదేశీ వర్తకులు, ఉద్యోగులకు మక్కా నగరంలో స్థిరనివాసముంటున్న స్థానికుల ఆదేశాలే వర్తిస్తాయి.

https://teluguislam.net

23 వ అంశం : హరమ్ పరిధుల్లో తాత్కాలిక నివాస ముంటున్న అంటే బయటి నుంచి వచ్చిన స్త్రీలు బహిష్టు స్రావం మూలంగా ఉమ్రా చేయలేకపోతే వారు బహిష్టు దినాలు పూర్తయిన తర్వాత హరమ్ పరిధులకు వెలుపల ఉన్న తన్యీమ్ లేక జియిర్రానా ప్రాంతానికి వెళ్ళి ఉమ్రా దీక్షబూని ఉమ్రా యాత్ర నెరవేర్చవచ్చు. (ముస్లిం)

24వ అంశం : మాటిమాటికీ తన్యీమ్ లేక జియిర్రానా నుండి ఇహ్రామ్ దీక్షబూని అతి ఎక్కువగా ఉమ్రాలు చేసే పద్ధతికి సున్నతులో రుజువు లేదు.

25వ అంశం : మీఖాత్ చేరుకొని ఇహ్రామ్ దీక్ష బూనటం ఉత్తమం. ఒకవేళ మీఖాత్‌కు చేరు కోవటానికి ముందే ఇహ్రామ్ దీక్షబూనినా ఫర్వాలేదు. (ముస్లిం)

గమనిక : మీఖాత్ చేరుకోకముందే ఇహ్రామ్ దీక్షబూనిన పక్షంలో మీఖాత్ చేరుకొని ఇహ్రామ్ గురించి సంకల్పించుకోవాలి.

https://teluguislam.net

26వ అంశం : హజ్ లేక ఉమ్రా చేయాలనుకునేవాడు ఇహ్రామ్ దీక్షబూనకుండానే మీఖాత్ ప్రాంతం దాటి వెళ్ళిపోతే అతను తిరిగి అదే మీఖాత్‌కు వెళ్ళి ఇహ్రామ్ దీక్ష బూనవలసి ఉంటుంది. (ముస్నదె షాఫయీ)

27వ అంశం : హజ్ లేక ఉమ్రా చేయాలనుకునేవారు ఇహ్రామ్ దీక్ష బూనకుండానే మీఖాత్ దాటివెళ్ళిపోయి తర్వాత మీఖాత్‌కు తిరిగి రావటం సాధ్యం కాకపోయినప్పుడు వారు ఒక మేకను కోసి (దాని మాంసాన్ని) పేదలకు పంచి పెట్టాలి. ఆ తర్వాత ఇహ్రామ్ దుస్తులు ధరించి హజ్ లేక ఉమ్రా చేయాలి. (బుఖారీ)

28వ అంశం : హజ్ లేక ఉమ్రా చేయాలన్న సంకల్పం లేనప్పుడు ఇహ్రామ్ దీక్షబూనకుండానే మీఖాత్ దాటి మక్కా నగరంలోకి ప్రవేశించ వచ్చు. (ముస్లిం)

https://teluguislam.net

2. కాలపరమైన మీఖాత్

29వ అంశం : సంవత్సరంలోని ఏ నెలలోనయినా ఉమ్రా కోసం ఇహ్రామ్ దీక్ష బూనవచ్చు.
(ముస్నదె షాఫయీ)

30వ అంశం : హజ్ కోసం ఇహ్రామ్ దీక్ష హజ్‌మాసాల్లోనే బూనాలి. (బుఖారీ)

31వ అంశం : హజ్ మాసాల్లో లేక హజ్ దినాల్లో ఇహ్రామ్ దీక్ష బూనినంత మాత్రాన హజ్ విధి అవదు.
(ముస్నదె షాఫయీ)

ఇహ్రామ్ రకాలు

32వ అంశం : ఇహ్రామ్‌లోని రకాలు ఈ క్రింది విధంగా ఉంటాయి.

1. ఉమ్రా ఇహ్రామ్ : ఇందులో కేవలం ఉమ్రా చేసే ఉద్దేశ్యంతో ఇహ్రామ్ దీక్షబూనటం జరుగుతుంది.
(ముస్లిం)

2. హజ్జె ఇఫ్రాద్ కోసం ఇహ్రామ్ : ఇందులో కేవలం హజ్ చేసే ఉద్దేశ్యంతో ఇహ్రామ్ దీక్షబూనటం జరుగుతుంది.
(ముస్లిం)

https://teluguislam.net

3. హజ్జె ఖిరాన్ ఇహ్రామ్ : ఇందులో ఉమ్రా మరియు హజ్ రెండింటి సంకల్పంతో ఇహ్రామ్ దీక్షబూని హజ్ పూర్తయిన తర్వాతే దీక్షను విరమించటం జరుగుతుంది. (ముస్లిం)

4. హజ్జె తమత్తూ ఇహ్రామ్ : ఇందులో ముందు ఉమ్రా కోసం ఇహ్రామ్ దీక్ష బూనటం జరుగుతుంది. ఉమ్రా పూర్తయిన తర్వాత ఇహ్రామ్ దీక్షను విరమిస్తారు. హజ్ దినాల్లో మళ్ళీ తమ నివాస స్థలాల నుంచి ఇహ్రామ్ దీక్షబూని హజ్ పూర్తయిన తర్వాత దాన్ని విరమిస్తారు. (ముస్లిం)

(★ గమనిక – ఇహ్రామ్ అంటే హాజీ తాను హజ్ చేసేటప్పుడు లేక మూతమిర్ తాను ఉమ్రా చేసేటప్పుడు (ఒంటిని కప్పుకోవటానికి) ఉపయోగించే రెండు దుప్పట్లు అన్న మాట).

గమనిక : హజ్జె తమత్తూ చేయాలని బయలు దేరిన వ్యక్తి హజ్ మాసాల్లో (అంటే షవ్వాల్, జూఖాదా నెలల్లో) ఉమ్రా చేసిన తర్వాత తన నగరానికి ఉదా:- జిద్దా, రియాద్, దమ్మామ్‌కు లేక తన దేశానికి ఉదా:- పాకిస్తాన్, భారత దేశానికి వెళ్ళిపోయి హజ్ దినాల్లో మళ్ళీ తిరిగొచ్చి కేవలం

https://teluguislam.net

హజ్ మాత్రమే చేసుకుంటే అతని హజ్జె తమత్తూ సమంజసం కాదు. ఎందుకంటే హజ్జె తమత్తూ కోసం ఇంటి నుంచి బయలుదేరాక ఒకే ప్రయాణంలో ఉమ్రా మరియు హజ్ రెండూ చేయటం అవసరం.

33వ అంశం : హజ్జె ఖిరాన్ కోసం దీక్షబూనాలనుకున్నప్పుడు ఖుర్బానీ జంతువుని వెంట తీసుకెళ్ళటం మస్నూన్ పద్ధతి. (నసాయి-సహీ)

34వ అంశం : ఖుర్బానీ జంతువుని వెంట తీసుకెళ్ళనివారు హజ్జె తమత్తూ కోసం ఇహ్రామ్ దీక్షబూనటం మస్నూన్ పద్ధతి. (ఇబ్నెమాజా-సహీ)

గమనిక : సౌదీ అరేబియాలోని వివిధ నగరాల్లో హజ్ యాత్రకు వారం పదిరోజుల ముందు అమ్మబడే ఖుర్బానీ కూపన్లను తమ నగరాల్లోనే కొనుక్కొని మక్కాకు బయలుదేరితే అది ఖుర్బానీకి ప్రత్యామ్నాయం కాగలదు. కనుక హజ్ చేసే వ్యక్తి ఆ కూపన్ గనక కొనుక్కుంటే హజ్జె ఖిరాన్ కోసం ఇహ్రామ్ దీక్షబూనవచ్చు. వాస్తవం అల్లాహ్‌కే బాగా తెలుసు.

https://teluguislam.net

35వ అంశం : దైవప్రవక్త (సల్లం) హజ్జె ఖిరాన్ కోసం ఇహ్రామ్ దీక్షబూనారు. (ఇబ్నెమాజా, తిర్మిజీ- సహీ)

36వ అంశం : మక్కా నగరానికి ఖుర్బానీ జంతువుని తాముండే చోటు నుండి తీసుకు వెళ్ళే హాజీలు కేవలం హజ్జె ఖిరాన్ మాత్రమే చేయగలరు. (ముస్లిం)

37వ అంశం : హజ్జె తమత్తూ కోసం ఇహ్రామ్ దీక్షబూనటం ఉత్తమం (ముస్లిం)

హజ్ సంకల్పాన్ని ఉమ్రా సంకల్పంగా మార్చుకోవటం

38వ అంశం : మీఖాత్ నుండి హజ్జె ఇఫ్రాద్ లేక హజ్జె ఖిరాన్ కోసం ఇహ్రామ్ దీక్ష బూనిన వ్యక్తి మక్కా చేరుకోక ముందు గాని లేక చేరుకున్న తర్వాత గాని హజ్జె తమత్తూ చేయాలనుకుంటే అతను తన సంకల్పాన్ని మార్చుకొని హజ్ కోసం బూనిన ఇహ్రామ్‌ను ఉమ్రా కోసం బూనే ఇహ్రామ్‌గా మార్చుకోవచ్చు. (ముస్లిం)

https://teluguislam.net

39వ అంశం : హజ్జె ఖిరాన్ చేయాలనుకుంటున్న వ్యక్తి తన వెంట మక్కాకు ఖుర్బానీ పశువుని తీసుకు వెళ్ళినట్లయితే అతను తన హజ్ సంకల్పాన్ని ఉమ్రా సంకల్పంగా మార్చుకోలేడు.

(ముస్లిం)

40వ అంశం : మీఖాత్ నుండి ఉమ్రా చేయాలని ఇహ్రామ్ దీక్ష బూనిన వ్యక్తి పిమ్మట తన ఉమ్రా సంకల్పాన్ని హజ్ సంకల్పంగా మార్చుకోలేడు. అలా చేయటానికి సున్నత్‌లో రుజువు లేదు.

ఇహ్రామ్‌కు సంబంధించిన విషయాలు

41వ అంశం : ఉమ్రా లేక హజ్ కోసం ఇహ్రామ్ దీక్ష బూనటం విధి. (ముస్లిం)

42వ అంశం : ఇహ్రామ్ దుస్తుల్లో లుంగీ, దుప్పటి, (గిలకల క్రిందికి ఉండే) బూట్లు ఉంటాయి.

(ముస్నదె అహ్మద్ - సహీ)

https://teluguislam.net

43వ అంశం : ఇహ్రామ్ దీక్ష బూనే వ్యక్తికి లుంగీ గనక లభించకపోతే షరాయి అయినా తొడుక్కోవచ్చు. అలాగే గిలకల క్రిందికి ఉండే బూట్లు లభ్యం కాకపోతే మామూలు బూట్లయినా తొడుక్కోవచ్చు. (ముస్లిం)

44వ అంశం : ఇహ్రామ్ దీక్షలో నున్న వ్యక్తి గనక మరిచిపోయి లేక తెలియకకుట్టు వస్త్రాలు ధరించటమో లేక తలమీద వస్త్రం కప్పుకోవటమో లేక పరిమళం పూసుకోవటమో లేక గోళ్ళు కత్తిరించటమో లేక వెంట్రుకలు ఊడబీకటమో చేస్తే అందుకతను ఫిద్‌యాగాని బలిగాని ఇవ్వవలసిన అవసరం లేదు. కాకపోతే తనకు గుర్తు రాగానే ఆ పని వదలేయాలి.

45వ అంశం : బహిష్టు లేక పురిటి రక్తస్రావంలో ఉండి ఉమ్రా లేక హజ్ కోసం వెళ్ళే స్త్రీలు కూడా మీఖాత్ నుండి ఇహ్రామ్ దీక్ష బూనాలి. (ముస్లిం)

https://teluguislam.net

46వ అంశం : వ్యాధి బెడద లేని పక్షంలో బహిష్టు, పురిటి రక్తస్రావంలో ఉన్న స్త్రీలు ఇహ్రామ్ దీక్ష బూనక ముందు గుస్ల్ చేసుకోవాలి. (ముస్లిం)

47వ అంశం : స్త్రీలు సాధారణంగా ధరించే దుస్తులే వారి ఇహ్రామ్ దుస్తులు. వారి కోసం ప్రత్యేకమైన దుస్తులు కుట్టించటానికి సున్నత్‌లో రుజువు లేదు.

48వ అంశం : ఇహ్రామ్ దుస్తులు ధరించేటప్పుడు స్త్రీలు తమ శిరోజాలను కట్టుకోవటం లేక వాటిని కట్టుకోవటం కోసం ప్రత్యేక గుడ్డలు కుట్టించటం సున్నత్ ద్వారా రుజువుకాని విషయం.

49వ అంశం : ఇహ్రామ్ కోసం రంగు దుస్తులు ఉపయోగించటం ధర్మసమ్మతమే గాని తెల్లదుస్తులు ఉపయోగించటం ఉత్తమం.(నసాయి-సహీ)

50వ అంశం : పరిమళం పూసివున్న దుప్పటిని ఇహ్రామ్ కోసం ఉపయోగించరాదు.(ఇబ్నెమాజా-సహీ)

https://teluguislam.net

51వ అంశం : ఇహ్రామ్ దీక్ష బూనే ముందు గుస్ల్ చేయటం మస్నూన్. (తిర్మిజీ-సహీ)

52వ అంశం : ఇహ్రామ్ దీక్ష బూనే ముందు పురుషులు ఒంటికి పరిమళం పూసుకోవటం సున్నత్. (ముస్లిం)

53వ అంశం : ఫర్జ్ నమాజ్ నెరవేర్చి ఇహ్రామ్ దీక్ష బూనటం అభిలషణీయం. (ముస్లిం)

54వ అంశం : ఇహ్రామ్ దీక్షబూనే ముందు రెండు రకాతులు నఫిల్ నమాజు చేయటానికి సున్నత్‌లో రుజువు లేదు.

55వ అంశం : ఇహ్రామ్ దీక్షబూనే ముందు హజ్ మరియు ఉమ్రా రెండింటి సంకల్పం చేసుకోదలిస్తే

لَبَّيْكَ عُمْرَةً وَحَجًّا

"లబ్బైక్ ఉమ్‌రతన్ వ హజ్జన్" అని అనటం మస్నూన్ (ముస్లిం)

గమనిక : కేవలం ఉమ్రా కోసం ఇహ్రామ్ కట్టుకుంటున్నట్లయితే لَبَّيْكَ عُمْرَةً 'లబ్బైక్ ఉమ్‌రతన్' అని అనాలి. ఒకవేళ హజ్ కోసం ఇహ్రామ్

https://teluguislam.net

కట్టుకుంటున్నట్లయితే لَبَّيْكَ حَجًّا "లబ్బైక్ హజ్జన్" అని అనాలి.

56వ అంశం : తవాఫె ఉమ్రాలో (అంటే ఉమ్రా యాత్రలో కాబా ప్రదక్షిణాలు చేసేటప్పుడు) అంగ వస్త్రాన్ని కుడి భుజం క్రింద నుంచి తీసి ఎడమ భుజంపై వేసుకోవటం మస్నూన్. దీనినే 'ఇజ్తిబా' అని అంటారు.

(అబూదావూద్-సహీ)

57వ అంశం : ఇహ్రామ్ స్థితిలో 'ఇజ్తిబా' చేయటమనేది కేవలం తవాఫె ఉమ్రాకు మాత్రమే పరిమితం. సాధారణ పరిస్థితుల్లో ముఖ్యంగా నమాజు చేస్తున్నప్పుడు రెండు భుజాల మీద ఇహ్రామ్‌కు సంబంధించిన అంగవస్త్రం ఉండటం తప్పని సరి.

(బుఖారీ)

58వ అంశం : ఇహ్రామ్ దీక్షబూనిన తర్వాత తల్బియా పఠించటం మస్నూన్. (ముస్నదె అహ్మద్, ఇబ్నె హిబ్బాన్)

59వ అంశం : మీఖాత్ చేరుకోక ముందు ఇహ్రామ్

https://teluguislam.net

దీక్షబూనవచ్చు గాని మీఖాత్ చేరుకొని దీక్షబూనటం ఉత్తమం. (ముస్నదె షాఫయీ)

60వ అంశం : మీఖాత్ చేరుకోకముందు ఇహ్రామ్ కట్టుకున్న పక్షంలో మీఖాత్ చేరుకొని ఇహ్రామ్ సంకల్పం చేసుకోవాలి. తల్బియా పఠించటం మొదలు పెట్టాలి.

61వ అంశం : ఇహ్రామ్ దీక్ష బూనిన తర్వాత ఏదయినా ఆటంకం ఎదురవటం మూలంగా ఉమ్రా లేక హజ్ చేయలేకపోయిన పక్షంలో హాజీ లేక మూతమిర్ (ఉమ్రా చేయాలనుకున్నవాడు) ఒక పశువుని జిబహ్ చేసి, ఇహ్రామ్ దీక్షను విరమించాలి. *(బుఖారీ)*

62వ అంశం : ఏ వ్యక్తికయినా వ్యాధి లేక తలనొప్పి మూలంగా ఖుర్బానీ రోజుకు ముందే ఇహ్రామ్ దీక్షను విరమించవలసి వస్తే అతను మూడు రోజులు ఉపవాసం ఉండాలి. లేదా ఆరుగురు నిరుపేదలకు అన్నం తినిపించాలి లేదా ఒక మేకను జిబహ్ చేయాలి.

(బఖరా సూరా 196వ సూక్తి)

https://teluguislam.net

63వ అంశం : వ్యాధి తదితర భయాల మూలంగా ఎవరైనా ఇహ్రామ్ దీక్షబూనేటప్పుడు వ్యాధి గనక ఎక్కువయితే మధ్యలోనే ఇహ్రామ్ దీక్షను విరమిస్తానని సంకల్పించుకుంటే అతను హజ్ లేక ఉమ్రా నెరవేర్చకముందే ఇహ్రామ్ దీక్ష విరమించినా అందుకు ఫిద్యా గాని బలిగాని ఇవ్వాల్సిన అవసరం ఉండదు. (ముస్లిం)

64వ అంశం : హజ్ లేక ఉమ్రా చేయాలనుకుంటున్న ప్రస్తుతం వారు తమ వెంటలేని పండితుని లేక మహాత్ముని సహచర్యం పొందే ఉద్దేశ్యంతో ఇహ్రామ్ దీక్షబూనేటప్పుడు "ఆయన ఇహ్రామ్ లాంటిదే నాది కూడా" అని సంకల్పించుకోవచ్చు. (బుఖారీ-ముస్లిం)

https://teluguislam.net

ఇహ్రామ్ స్థితిలో ధర్మసమ్మతమైన విషయాలు

65వ అంశం : ఇహ్రామ్ స్థితిలో తల కడుక్కోవటం, తల రుద్దటం, తలంటు పోసుకోవటం ధర్మ సమ్మతమే. (ముస్లిం)

66వ అంశం : మొహం, చేతులు కడుక్కోవటానికి లేక గుస్ల్ చేయటానికి సువాసన లేని సబ్బు వాడవచ్చు.

67వ అంశం : ఇహ్రామ్ స్థితిలో చికిత్స నిమిత్తం కళ్ళకు సుర్మా రాసుకోవటం లేక కళ్లల్లో మందు వేసుకోవటం చేయవచ్చు. అయితే అందులో సువాసన ఉండకూడదు.

(ముస్లిం, ఫిక్‌హుస్సున్నహ్)

68వ అంశం : ఇహ్రామ్ స్థితిలో చికిత్స నిమిత్తం శరీరంలోని ఏదైనా అవయవం నుంచి రక్తం తీయటం, గాయానికి కట్టుకట్టటం చేయవచ్చు.

(ముస్లిం)

https://teluguislam.net

69వ అంశం : ఇహ్రామ్ స్థితిలో సువాసన లేని నూనెగాని లేక సబ్బు గాని ఉపయోగించవచ్చు.
(ముస్నదె అహ్మద్-సహీ)

70వ అంశం : ఇహ్రామ్ స్థితిలో పువ్వు వాసన చూడవచ్చు.
(బుఖారీ)

71వ అంశం : ఇహ్రామ్ స్థితిలో ఉంగరం, నడుంపట్టా, కళ్ళ జోడు, వాచీ లాంటివి ఉపయోగించవచ్చు.
(బుఖారీ)

72వ అంశం : ఇహ్రామ్ స్థితిలో తినబడే, త్రాగబడే మందుల ద్వారా చికిత్స చేయవచ్చు.
(బుఖారీ)

73వ అంశం : ఇహ్రామ్ స్థితిలో తల, శరీరం గోక్కోవచ్చు.
(బుఖారీ)

74వ అంశం : ఇహ్రామ్ స్థితిలో గుడారం, కప్పు, గొడుగు మొదలగువాటి నీడలో నించోవచ్చు.
(ముస్నదె అహ్మద్, ముస్లిం)

75వ అంశం : ముహ్రిమ్ (ఇహ్రామ్ స్థితిలో ఉన్న వ్యక్తి) ఇహ్రామ్ దుస్తులు ఉతుక్కోవచ్చు. దుస్తులు

https://teluguislam.net

మార్చుకోవాలన్నా మార్చుకోవచ్చు.
(ముస్లిం)

76వ అంశం : స్త్రీలు ఇహ్రామ్ స్థితిలో ఆభరణాలు ధరించ వచ్చు. అంతేకాదు రంగు దుస్తులయినా ధరించవచ్చు. (బుఖారీ)

77వ అంశం : ఇహ్రామ్ స్థితిలో పిల్లల్ని లేక నౌకర్లను సంస్కారం నేర్పే ఉద్దేశ్యంతో మందలించ వచ్చు. (అబూదావూద్ -సహీ)

78వ అంశం : ఇహ్రామ్ స్థితిలో సముద్రపు జంతువుల్ని వేటాడటం, వాటి లావాదేవీలు జరపటం, దాని మాంసం తినటం ధర్మసమ్మతమే (మాయిదా సూరా 96వ సూక్తి).

79వ అంశం : ఇహ్రామ్ స్థితిలో పాము, తేలు, కాకి, గ్రద్ద, కరిచే కుక్క. ఇతర క్రూరమృగాలు ఉదా:- పులి, చిరుతపులి మొదలగువాటిని హరమ్ ప్రాంతంలోనయినా చంపవచ్చు. (ముస్లిం)

80వ అంశం : ఇహ్రామ్ స్థితిలో దోమ, ఈగ, పేను, కుట్టే చీమ మొదలగు వాటిని కూడా చంపవచ్చు. (ఫిక్‌హుస్సున్నహ్)

https://teluguislam.net

81వ అంశం :అవసర పరిస్థితుల్లో ముహ్రిమ్ తన వెంట ఆయుధాలు కూడా ఉంచుకోవచ్చు.
(ముస్నదె అహ్మద్, బుఖారీ)

ఇహ్రామ్ స్థితిలో చేయకూడని పనులు

82వ అంశం : ఇహ్రామ్ స్థితిలో ఈ క్రింది వస్తువులు ఉపయోగించరాదు.

(1) కుట్టు వస్త్రాలు (పురుషులకు) (2) తలపాగా, టోపీ లేక తలమీద బట్ట కప్పుకోవటం (పురుషులకు) (3) మేజోళ్ళు, లేక గిలకల కన్నా పైకి ఉండే బూట్లు (పురుషులకు) (4) ఒంటకి లేక ఇహ్రామ్ బట్టలకు పరిమళం పూయటం (స్త్రీ, పురుషులిరువురికి) (బుఖారీ)

83వ అంశం : ఇహ్రామ్ దీక్షబూనిన తర్వాత ఇహ్రామ్‌కు సంబంధించిన అంగవస్త్రాల మీద పరిమళాలు పూయరాదు. (నసాయి-సహీ)

84వ అంశం : ముహ్రిమ్ చనిపోయినా అతని మృత దేహానికి పరిమళం పూయకూడదు. తల కూడా కప్పకుండానే ఉంచాలి.(నసాయి-సహీ)

https://teluguislam.net

85వ అంశం :	ముహ్రిమ్ (ఇహ్రామ్ స్థితిలో ఉన్నవారు) నికాహ్ చేసుకోరాదు. చేయనూరాదు. అంతే కాదు నికాహ్ సందేశం కూడా పంపరాదు. (ముస్లిం)
86వ అంశం :	ఇహ్రామ్ స్థితిలో భూచరాలను వేటాడటం జిబహ్ చేయటం రెండూ వారించబడ్డాయి. *(ముస్లిం)*
87వ అంశం :	ఇహ్రామ్ స్థితిలో వేటగాడికి కనీసం సహాయమయినా చేయరాదు. *(ముస్లిం)*
88వ అంశం :	ఇహ్రామ్ స్థితిలో లేనివారు తమ కోసం వేటాడిన జంతువు మాంసాన్ని ముహ్రిమ్ తినవచ్చు. కాని అదే ముహ్రిమ్‌కు ఇవ్వటం కోసం వేటాడి పట్టిన జంతువు మాంసం మాత్రం తినరాదు. *(ముస్లిం)*
89వ అంశం :	ముహ్రిమ్ స్త్రీలు తమ మొహాన్ని పరదా లో ఉంచరాదు. అయితే అవసరమయినప్పుడు మొహం దాచుకోవటం కోసం స్త్రీలు దుప్పట్లను గాని లేక వోణీలను గాని

https://teluguislam.net

ఉపయోగించవచ్చు. అలాంటప్పుడు వోణీ మొహానికి అంటుకున్నా తప్పులేదు.
(ముస్నదె అహ్మద్, అబూదావూద్, ఇబ్నెమాజా)

90వ అంశం : ముహ్రిమ్ స్త్రీలు చేతులకు గ్లౌజులు తొడుక్కోరాదు. (తిర్మిజీ-సహీ)

91వ అంశం : ఇహ్రామ్ స్థితిలో లైంగిక చేష్టలు గాని బూతుమాటలు గాని, కొట్లాటలు ఇతర అవిధేయతా పనులు గాని చేయరాదు.
(బుఖారీ)

92వ విషయం: ఇహ్రామ్ స్థితిలో వేటాడినందుకు లేక (తన కోసం వేటాడబడిన మాంసం) తిన్నందుకు పరిహారం ఒక మేకపోతును ఖుర్బానీ ఇవ్వటం. (ఇబ్నెమాజా-సహీ)

గమనిక: ముహ్రిమ్ పెద్ద జంతువుని వేటాడితే దానికి పరిహారంగా పెద్ద పశువుని ఖుర్బానీ ఇవ్వాలి. ఒకవేళ చిన్న జంతువుని వేటాడితే దానికి పరిహారంగా చిన్న పశువుని ఖుర్బానీ ఇవ్వాలి.

https://teluguislam.net

ఉదా:- అడవి గాడిదకు బదులు ఆవుని జింకకు బదులు మేకపోతుని లేక మేకను ఖుర్బానీ ఇవ్వాలి.

93వ అంశం : ఇహ్రామ్ స్థితిలో వెంట్రుకలు కత్తిరించుకోవటం, తల గొరిగించుకోవటం, గోళ్లు కత్తిరించుకోవటం చేయరాదు.

(బఖరా సూరా 196వ సూక్తి)

94వ అంశం : ఇహ్రామ్ స్థితిలో భార్యతో సంభోగించరాదు. దానివల్ల హజ్ వ్యర్థమైపోతుంది.

(ముఅత్తా ఇమామ్ మాలిక్)

ఫిద్‌యా ఆదేశాలు

95వ అంశం : హాజీ లేక మూతమిర్ (ఉమ్రా చేస్తున్న వాడు) ఇహ్రామ్ స్థితిలో చేయకూడని పని ఏదయినా చేస్తే దానికి పరిహారంగా అతను తప్పనిసరిగా ఒక పశువును ఖుర్బానీ ఇవ్వటమో లేక ఆరుగురు నిరుపేదలకు అన్నం తినిపించటమో లేక మూడు రోజులు

https://teluguislam.net

ఉపవాసముండటమో చేయాలి. (బుఖారీ)

96వ అంశం : వ్యాధి లేక తలనొప్పి మూలంగా ఖుర్బానీ రోజుకి ముందే ఇహ్రామ్ విరమించవలసి వచ్చినప్పుడు పైన పేర్కొనబడిన ఫిద్యా (పరిహారం) చెల్లించాలి. (బుఖారీ)

97వ అంశం : ఇహ్రామ్ దీక్ష బూనిన తర్వాత ఏదయినా కారణం చేత హాజీ లేక మూతమిర్ హజ్ లేక ఉమ్రా చేయలేకపోయిన పక్షంలో వారు ఒక పశువుని జిబహ్ చేసి ఇహ్రామ్ దీక్షను విరమించాలి. (బుఖారీ)

98వ అంశం : ఇహ్రామ్ స్థితిలో భార్యతో సంభోగించి నందుకు పరిహారంగా ఒక ఒంటెను ఖుర్బానీ చేయటం తో పాటు మరుయేడు రెండో హజ్ చేయాలి.

(ముఅత్తా ఇమామ్‌మాలిక్)

గమనిక: ఇహ్రామ్ స్థితిలో చేయకూడని విషయాలను మూడు తరగతులుగా విభజించవచ్చు. అవి:

https://teluguislam.net

1) ఇహ్రామ్‌లో మర్చిపోవటం మూలంగా లేక తెలియక పోవటం మూలంగా చేసే పనులు. వీటిపై ఎలాంటి ఫిద్‌యా గాని బలి (ఖుర్బానీ) గాని ఉండదు. అయితే గుర్తు రాగానే లేక తెలియగానే ఆ పనులు వదిలేయటం తప్పనిసరి. ఉదా: కుట్టు వస్త్రాలు ధరించటం, తలమీద వస్త్రం కప్పుకోవటం, పరిమళాలు ఉపయోగించటం, గోళ్లు వెంట్రుకలు ఊడబీక్కోవటం మొదలగునవి.

2) ఇహ్రామ్‌లో కొన్ని పనులు చేస్తే దానికి పరిహారంగా ఒక పశువుని ఖుర్బానీ ఇవ్వవలసి ఉంటుంది లేదా ఆరుగురు నిరుపేదలకు అన్నం తినిపించాలి లేదా మూడు రోజులు ఉపవాసం ఉండాలి. ఉదా:- భూచరాలను వేటాడటం, పెళ్ళి చేసుకోవటం, చేయటం, ఖుర్బానీ రోజుకు ముందు వెంట్రుకలు కత్తిరించుకోవటం.

3) హజ్ యాత్రను నిర్వీర్యం చేసే పనులు. ఉదా:- భార్యతో సంభోగించటం. దాని మూలంగా మరు యేడు మరో హజ్ చేయవలసి ఉంటుంది. పరిహారంగా ఒక ఒంటెను ఖుర్బానీ ఇవ్వవలసి ఉంటుంది.

https://teluguislam.net

గమనిక: హజ్‌కు సంబంధించిన ఖుర్బానీ కాక ఫిద్‌యా ఖుర్బానీ వేరుగా ఇవ్వవలసి ఉంటుంది.

తల్బియా వివరాలు

99వ అంశం : ఉమ్రా లేక హజ్ కోసం ఇహ్రామ్ దీక్షబూనిన తర్వాత తల్బియా చెప్పాలన్న ఆదేశం ఉంది. (ఇబ్నెహిబ్బాన్, అహ్మద్)

100వ అంశం: తల్బియాలోని మసూన్ వచనాలు ఇవి:

لَبَّيْكَ اللَّهُمَّ لَبَّيْكَ لَبَّيْكَ لَا شَرِيكَ لَكَ لَبَّيْكَ إِنَّ الْحَمْدَ وَالنِّعْمَةَ لَكَ وَالْمُلْكَ لَا شَرِيكَ لَكَ

"లబ్బైక్, అల్లాహుమ్మ లబ్బైక్ లా షరీక లక లబ్బైక్ ఇన్నల్ హమ్ద వన్నిమత లక వల్ ముల్క్ లా షరీక లక".

"హాజరయ్యాను అల్లాహ్! హాజరయ్యాను. నీకు భాగస్వాములు ఎవరూ లేరు. నేను హాజరయ్యాను. స్తోత్రం నీకే శోభిస్తుంది. అనుగ్రహాలన్నీ నీవు ప్రసాదించినవే. విశ్వ సామ్రాజ్యం నీదే. నీకు సహవర్తులు ఎవరూ లేరు". (బుఖారీ)

101వ అంశం: హజ్ కోసం ఇహ్రామ్ దీక్షబూని తల్బియా చెప్పిన తర్వాత ఒకసారి

https://teluguislam.net

اَللّٰهُمَّ حَجَّةٌ لَا رِيَاءَ فِيهَا وَلَا سُمْعَةَ

"అల్లాహుమ్మ హజ్జతన్ లా రియాఅ ఫీహా వలా సుమ్అతన్" అని పలకటం మస్నూన్. (ఇబ్నెమాజా-సహీ)

102వ అంశం: తల్బియా చెప్పిన తర్వాత స్వర్గప్రాప్తి కోసం, నరక విముక్తి కోసం ప్రార్థన చేయటం మస్నూన్. (ముస్నదె షాఫయీ)

103వ అంశం: ప్రార్థనా వచనాలు ఇవి:

اَللّٰهُمَّ إِنِّي أَسْأَلُكَ رِضْوَانَكَ وَالْجَنَّةَ وَأَعُوذُ بِرَحْمَتِكَ مِنَ النَّارِ

అల్లాహుమ్మ ఇన్నీ అస్అలుక రిజ్వానక వల్ జన్నత అవూజు బిక బిరహ్మతిక మినన్నారి. (అనువాదం : ఓ అల్లాహ్ ! నేను నిన్ను నీ అనుగ్రహాన్ని, స్వర్గాన్ని ఇవ్వమని అడుగు తున్నాను. ఇంకా నీ కరుణ ఆధారంగా అగ్ని నుండి శరణు వేడుకుంటున్నాను).

104వ అంశం: తల్బియా తర్వాత اَللّٰهُمَّ إِنِّي أُرِيدُ الْحَجَّ فَيَسِّرْهُ لِي

"అల్లాహుమ్మ ఇన్నీ ఉరీదుల్ హజ్జ

ఫయస్సిర్‌హు లీ" అని పలికే పద్ధతికి సున్నత్‌లో ఆధారం లేదు.

105వ అంశం: బిగ్గరగా తల్బియా పఠించటం హజ్ యాత్ర పుణ్యాన్ని ఇతోధికం చేస్తుంది. (తిర్మిజీ-సహీ)

106వ అంశం: పురుషులు మాత్రమే బిగ్గరగా తల్బియా పఠించాలి. (ఇబ్నెమాజా-సహీ)

107వ అంశం: స్త్రీలు బిగ్గరగా తల్బియా పఠించరాదు. వారు తమకు వినపడేంత శబ్దంతో మాత్రమే తల్బియా పఠించాలి. (ముస్లిం)

108వ అంశం: ఉమ్రా యాత్రలో కాబా ప్రదక్షిణాలు (తవాఫ్) మొదలుపెట్టే ముందు తల్బియా పఠించటం ఆపేయాలి.(తిర్మిజీ జయీఫ్)

109వ అంశం: హజ్ యాత్రలో జుల్‌హిజ్జ మాసపు పదో తేదీ నాడు (ఖుర్బానీ ఇచ్చేరోజు) 'జమ్రె అఖబా' పై రాళ్లు విసిరే ముందు తల్బియా పఠించటం ఆపేయాలి.(అబూదావూద్-సహీ)

110వ అంశం: బృందంలో ఉన్న ప్రయాణీకులందరూ ముక్తకంఠంతో తల్బియా పఠించే విధానం సున్నత్‌లో లేదు.

https://teluguislam.net

మక్కా మరియు మస్జిదె హరామ్‌లోకి ప్రవేశించేటప్పటి వివరాలు

111వ అంశం: పవిత్ర మక్కా నగరంలోకి ప్రవేశించే ముందు 'జీతువా' లోయ ప్రాంతం (కొత్త పేరు ఆబారె జాహిద్)లో రాత్రి గడపటం మస్నూన్. (బుఖారీ)

112వ అంశం: మక్కా నగరంలోకి ప్రవేశించే ముందు గుస్ల్ చేయటం అభిలషణీయం. (బుఖారీ)

113వ అంశం: లోతట్టు ప్రాంతం గుండా మక్కాలోకి ప్రవేశించటం ముస్తహబ్. బాబుషబీకా సమీపంలో షామియా వీధి లోతట్టు కనుమ ప్రాంతం గుండా వెళ్ళిపోవటం ముస్తహబ్.

(అబూదావూద్ - సహీ)

114వ అంశం: మక్కాలోకి ప్రవేశించేటప్పుడు ఈ క్రింది దుఆ పఠించటం మస్నూన్. (తబ్రానీ)

اَللّٰهُمَّ بَارِكْ لَنَا فِيْهَا (ثَلَاثًا) اَللّٰهُمَّ ارْزُقْنَا جَنَاهَا
وَحَبِّبْنَا اِلٰى اَهْلِهَا وَحَبِّبْ صَالِحَ اَهْلِهَا اِلَيْنَا

https://teluguislam.net

	“అల్లాహుమ్మ! బారిక్ లనా ఫీహా” అని మూడుసార్లు పలికి ఆ తర్వాత “అల్లాహుమ్మర్జుఖ్నా జనాహా వ జన్నిబ్నా ఇలా అహ్లిహా వ హబ్బిబ్ సాలిహ అహ్లిహా ఇలైనా” అని పఠించాలి.
గమనిక:	ఇతర నగరాల్లోకి ప్రవేశించేటప్పుడు ఏ దుఆ పఠిస్తామో మక్కాలోకి ప్రవేశించేటప్పుడు కూడా అదే దుఆ పఠించాలి. మక్కా నగరంలోకి ప్రవేశించేటప్పుడు పఠించవలసిన ప్రత్యేక దుఆ ఏదీ దైవప్రవక్త(సల్లం) ద్వారా రుజువు కాలేదు.
115వ అంశం:	మస్జిదె హరామ్‌లోకి బాబెషైబా (ఇప్పుడు బాబుస్సలామ్) ద్వారా ప్రవేశించటం మస్నూన్. (ఇబ్నెఖుజైమా–సహీ)
116వ అంశం:	మస్జిదె హరామ్‌లోకి ప్రవేశించేటప్పుడు ఈ క్రింది దుఆ పఠించాలి : بِسْمِ اللّٰهِ وَالسَّلَامُ عَلٰى رَسُوْلِ اللّٰهِ اَللّٰهُمَّ اغْفِرْلِيْ ذُنُوْبِيْ وَافْتَحْ لِيْ اَبْوَابَ رَحْمَتِكَ اور نکلتے وقت یہ دعا پڑھنی چاہیے

https://teluguislam.net

بِسْمِ اللّٰهِ وَالسَّلَامُ عَلٰى رَسُوْلِ اللّٰهِ اَللّٰهُمَّ اغْفِرْلِيْ ذُنُوْبِيْ وَافْتَحْ لِيْ اَبْوَابَ فَضْلِكَ

'బిస్మిల్లాహి వస్సలాము అలా రసూలిల్లాహి. అల్లాహుమ్మగ్ఫిర్‌లీ జునూబీ వఫ్తహ్‌లీ అబ్వాబ రహ్మతిక'. బయటికి వెడలేటప్పుడు ఈ క్రింది దు ఆపఠించాలి: 'అల్లాహుమ్మగ్ ఫిర్‌లీ జునూబీ వఫ్తహ్‌లీ అబ్వాబ ఫజ్‌లిక్'.

(ఇబ్నెమాజా-సహీ)

గమనిక: ఇతర మస్జిదుల్లోకి ప్రవేశించేటప్పుడు, బయటికి వెడలేటప్పుడు పఠించే దుఆలే మస్జిదె హరామ్‌లోకి ప్రవేశించేటప్పుడు, బయటికి వెడలేటప్పుడు కూడా పఠించాలి. దాని కోసం ప్రత్యేకమైన దుఆ ఏదీ దైవప్రవక్త (సల్లం) ద్వారా రుజువు కాలేదు.

117వ అంశం: దైవగృహాన్ని చూడగానే ఈ దుఆ పఠించటం అభిలషణీయం.

(ముస్నదె అహ్మద్, షాఫయి)

اَللّٰهُمَّ اَنْتَ السَّلَامُ وَمِنْكَ السَّلَامُ فَحَيِّنَا رَبَّنَا بِالسَّلَامِ

https://teluguislam.net

"అల్లాహుమ్మ అన్‌తస్సలాము వమిన్ కస్సలాము ఫ హయ్యినా రబ్బనా బిస్సలామ్". (అనువాదం : ఓ మా ప్రభూ! నీవు నిలువెల్లా శాంతివి. శాంతి నీ నుండే ప్రాప్తిస్తుంది. ఓ మా ప్రభూ! మాకు ప్రశాంత జీవితాన్ని ప్రసాదించు.)

118వ అంశం: మస్జిదె హరామ్‌లోకి ప్రవేశించిన తర్వాత అన్నిటికంటే ముందు వుజా చేసి తవాఫ్ చేయటం అభిలషణీయం. (బుఖారీ-ముస్లిం)

గమనిక : ఒకవేళ ఫర్జ్ నమాజ్ ప్రారంభమై ఉంటే లేక ఖజా నమాజు చేయవలసి ఉంటే ముందుగా నమాజ్ చేసుకొని ఆ తర్వాత తవాఫ్ చేయాలి.

119వ అంశం: మస్జిదె హరామ్‌లోకి ప్రవేశించి 'తహియ్యతుల్ మస్జిద్' నమాజ్ చేసే పద్ధతికి సున్నత్‌లో ఆధారం లేదు.

120వ అంశం: మస్జిదె హరామ్ నుండి వెనక్కి నడుస్తూ వెనక్కి నడుస్తూ బయటకి రావాలని సున్నతలో లేదు.

https://teluguislam.net

తవాఫ్ రకాలు

121వ అంశం: తవాఫ్*ఐదు రకాలు

(1) తవాఫె ఖుదూమ్ (2) తవాఫె ఉమ్రా (3) తవాఫె ఇఫాజా (4) తవాఫె విదా (5) నఫిల్ తవాఫ్

122వ అంశం: మక్కా నగరంలోకి ప్రవేశించిన తర్వాత మొట్టమొదటగా చేసే తవాఫ్‌ను "తవాఫె ఖుదూమ్" అని లేక "తవాఫె తహియ్యా" అని లేక "తవాఫె వురూద్" అని అంటారు. (ముస్లిం)

గమనిక: తవాఫె ఖుదూమ్ చేయటం వాజిబ్ కాదు. సున్నత్ మాత్రమే. కనుక ఎవరైనా మక్కా నగరం వెళ్ళకుండా నేరుగా మినాకో లేక అరఫాత్‌కో వెళ్ళిపోతే వారు బలిగాని లేక ఫిద్‌యా గాని ఇవ్వాల్సిన అవసరం లేదు.

* కాబా గృహం చుట్టూ ఏడుసార్లు ప్రదక్షిణాలు చేయటాన్ని ఒక తవాఫ్ అని అంటారు. ఒక ప్రదక్షిణాన్ని "షౌత్" అని అంటారు.

https://teluguislam.net

123వ అంశం: ఉమ్రా యాత్ర చేసేవారు మక్కా నగరం చేరుకొని మొట్టమొదటగా చేసే "తవాఫ్" ను "తవాఫె ఉమ్రా" అని అంటారు.
(అబూదావూద్-సహీ)

గమనిక: (1) ఉమ్రా యాత్రలో తవాఫె ఉమ్రా ఒక ముఖ్యమైన భాగం. అది చేయకపోతే ఉమ్రా నెరవేరదు. (2) మూతమిర్ (ఉమ్రా యాత్రికుడు) చేసే తవాఫె ఉమ్రాయే అతని కొరకు తవాఫె ఖుదూమ్ లేక తవాఫె తహియ్యా లేక తవాఫె వురూద్‌గా భావించ బడుతుంది.

124వ అంశం: జుల్ హిజ్జా మాసపు పదో తేదీన మినా ప్రాంతంలో ఖుర్బానీ చేసిన తర్వాత మక్కా వెళ్ళి దైవగృహం చుట్టూ తవాఫ్ చేయటం విధి. దీనిని తవాఫె ఇఫాజా లేక తవాఫె జియారత్ లేక తవాఫె హజ్ అని అంటారు.
(ముస్లిం)

125వ అంశం: హజ్ యాత్ర పూర్తి చేసుకున్న తర్వాత

https://teluguislam.net

మక్కా నుండి వెళ్ళిపోయే ముందు దైవగృహం చుట్టూ తవాఫ్ చేయుటం పరిపాటి. దీనిని 'తవాఫె విదా' అని అంటారు. (ముస్లిం)

126వ అంశం: తవాఫె ఖుదూమ్, తవాఫె ఉమ్రా, తవాఫె ఇఫాజా, తవాఫె విదా తప్ప ఇతర ఏ తవాఫ్ చేసినా అది నఫిల్ తవాఫ్ గానే పరిగణించ బడుతుంది.

గమనిక: దైవగృహం దగ్గర ఉన్నప్పుడు చేసే నఫిల్ ఆరాధనల్లో కెల్లా తవాఫ్ అత్యుత్తమ నఫిల్ ఆరాధన. వాస్తవం అల్లాహ్‌కే బాగా తెలుసు.

తవాఫ్ వివరాలు

127వ అంశం: దైవగృహం చుట్టూ చేయబడే ఒక తవాఫ్ పుణ్యం ఒక బానిసకు స్వేచ్ఛనిచ్చినందుకు లభించే పుణ్యానికి సమానం. (ఇబ్నెమాజా-సహీ)

128వ అంశం: తవాఫ్ చేయటానికి మర్మావయవాల మీద ఆచ్ఛాదన ఉండటం విధి. (బుఖారీ)

https://teluguislam.net

129వ అంశం: తవాఫ్ చేయటానికి అన్ని రకాల అశుద్ధతల నుండి పరిశుభ్రంగా ఉండటం అవసరం. (ముస్నదె అహ్మద్)

130వ అంశం: తవాఫ్ చేయటానికి వుజూతో ఉండటం అవసరం. (బుఖారీ-ముస్లిం)

131వ అంశం: తెల్లబట్ట, మొలల వ్యాధి, మూత్ర సంబంధ వ్యాధులున్నవారు ప్రతి తవాఫ్ కోసం సరి క్రొత్తగా వుజూ చేసుకోవాలి.

132వ అంశం: తవాఫె ఖుదూమ్ మరియు తవాఫె ఉమ్రాలో ఇజ్తిబా చేయటం మస్నూన్ (ఇజ్తిబా అంటే ఇహ్రామ్ అంగవస్త్రాన్ని కుడిభుజం కింది నుండి తీసి ఎడమ భుజంపై వేసుకోవటం).(అబూదావూద్-సహీ)

గమనిక: తవాఫ్ తర్వాత ముఖ్యంగా నమాజ్ సమయంలో ఇజ్తిబా చేయరాదు.

133వ అంశం: హజ్రె అస్వద్‌ను (నల్లరాయిని) ముద్దు పెట్టుకోవటంతో (లేక చేత్తో తాకి చేతికి ముద్దు పెట్టుకోవటంతో) తవాఫ్‌ను ప్రారంభించాలి. (తిర్మిజీ-సహీ)

https://teluguislam.net

134వ అంశం: తవాఫ్ చేసేటప్పుడు దైవగృహం కుడిచేతి వైపు ఉండాలి.

135వ అంశం: ఒక తవాఫ్‌లో ఏడు ప్రదక్షిణాలు ఉండాలి. *(తిర్మిజీ-సహీ)*

136వ అంశం: తవాఫె ఖుదూమ్‌లోని మొదటి మూడు ప్రదక్షిణాల్లో 'రమ్ల్' చేయటం (అంటే చిన్న చిన్న అడుగులతో వడివడిగా భుజాలు ఎగరేస్తూ నడవటం) మస్నూన్. *(తిర్మిజీ-సహీ)*

137వ అంశం: ఏడు ప్రదక్షిణాలు పూర్తి చేసుకున్న తర్వాత మఖామె ఇబ్రాహీమ్ దగ్గరికి వెళ్ళి రెండు రకాతులు నమాజ్ చేయటం మస్నూన్. *(తిర్మిజీ-సహీ)*

138వ అంశం: రెండు రకాతులు నమాజ్ చేసుకున్న తర్వాత సఫా, మర్వాల దగ్గరికి వెళ్ళే ముందు హజ్రె అస్వద్‌ను చుంబించటం మస్నూన్. *(తిర్మిజీ-సహీ)*

గమనిక : తవాఫె ఖుదూమ్‌లోని మొదటి మూడు ప్రదక్షిణాల్లో "రమ్ల్" చేయటం పురుషులకు

https://teluguislam.net

మాత్రమే పరిమితం. స్త్రీలు రమ్ల్ చేయ రాదు.

139వ అంశం: హజ్రె అస్వద్‌ను చుంబించేటప్పుడు (చేత్తో తాకి చేతిని ముద్దాడేటప్పుడు) بسم الله والله أكبر "బిస్మిల్లాహి వల్లాహు అక్బర్" అని పలకటం మస్నూన్. (ముస్నదె అహ్మద్)

140వ అంశం: హజ్రె అస్వద్‌ను తాకిన తర్వాత చేతిని ముద్దాడటం మస్నూన్. (బుఖారీ)

గమనిక : వీలు చిక్కితే 'రుక్నెయమానీ'ని అంటుకోవటం మాత్రమే సున్నత్. ఆ తర్వాత హజ్రె అస్వద్ మాదిరిగా చేతిని ముద్దాడాలని సున్నత్‌లో లేదు.

141వ అంశం: రద్దీ మూలంగా హజ్రె అస్వద్‌ను ముద్దాడటానికి వీలుకాకపోయినట్లయితే చేత్తో లేక కర్రతో హజ్రె అస్వద్‌ను తాకి దానిని ముద్దాడాలి. (ముస్లిం)

142వ అంశం: రద్దీగా ఉన్నప్పుడు హజ్రె అస్వద్‌ను ముద్దాడటం కోసం ఒకర్నొకరు తోసు

https://teluguislam.net

కోవటం, నెట్టుకోవటం చేయరాదు.
(ముస్నదె షాఫయీ)

143వ అంశం: వాహనం మీద లేక మంచం మీద కూర్చొని తవాఫ్ చేయవచ్చు. (బుఖారీ)

144వ అంశం: తవాఫ్‌లోని ప్రతి ప్రదక్షిణలో హజ్రె అస్వద్‌ను ముద్దాడటం మస్నూన్. (బుఖారీ)

145వ అంశం: ముద్దాడినప్పుడు కేవలం الله أكبر "అల్లాహు అక్బర్" అని కూడా అనవచ్చు. (బుఖారీ)

గమనిక: ఎవరైనా పిల్లవాణ్ని, ముసలివాణ్ణి లేక వ్యాధిగ్రస్తుణ్ణి ఎత్తుకొని తామిద్దరి కోసమని తవాఫ్ చేస్తే ఇన్షా అల్లాహ్, ఆ తవాఫ్ వారిరువురి తరపున నెరవేరుతుంది.

146వ అంశం: తవాఫ్‌లోని ప్రతి ప్రదక్షిణలో హజ్రె అస్వద్‌నూ, రుక్నె యమానీని చేత్తో తాకటం మస్నూన్. (అబూదావూద్-హసన్)

147వ అంశం: హజ్రె అస్వద్‌ను, రుక్నెయమానీని ముద్దాడటంలోని భేదం.

హజ్రె అస్వద్ | రుక్నెయమానీ

https://teluguislam.net

1. వీలు చిక్కితే హజ్రె అస్వద్‌ను నోటితో చుంబించటం మస్నూన్	1. రుక్నె యమానీని నోటితో చుంబించటం మస్నూన్ కాదు. కేవలం చేత్తో అంటుకోవటం మటుకే మస్నూన్.
2. హజ్రె అస్వద్‌ను చేత్తో అంటుకోలేకపోయినప్పుడు దూరం నుంచి సైగతో ముద్దాడటం మస్నూన్	2. రుక్నెయమానీని చేత్తో అంటుకోలేకపోయినప్పుడు దూరం నుంచి సైగతో ముద్దాడటం మస్నూన్ కాదు.
3. హజ్రె అస్వద్‌ను అంటుకున్నప్పుడు లేక దానివైపు సైగ చేసినప్పుడు "బిస్మిల్లాహి అల్లాహు అక్బర్"	3. రుక్నెయమానీని అంటుకున్నప్పుడు "బిస్మిల్లాహి అల్లాహు అక్బర్" అని గాని లేక కేవలం "అల్లాహు అక్బర్" అనిగాని

https://teluguislam.net

అని గాని లేక కేవలం
"అల్లాహు అక్బర్"
అనిగాని పలకటం
మస్నూన్.

4. హజ్రె అస్వద్‌ను
చుంబించటానికి
వీలుకాకపోయినప్పుడు
దాన్ని చేత్తో అంటుకొని
చేతిని ముద్దాడటం
మస్నూన్.

పలకటం మస్నూన్
కాదు.

4. రుక్నెయమానీని చేత్తో
అంటుకొని చేత్తో
ముద్దాడటం మస్నూన్
కాదు.

148వ అంశం: హజ్రె అస్వద్‌ను, రుక్నెయమానీని అంటు కోవటంలోని గొప్పదనం ఏమిటంటే ఆ రెంటినీ అంటుకోవటం మూలంగా పాపాలు తుడిచి పెట్టబడతాయి.

(ఇబ్నె ఖుజైమా-సహీ)

https://teluguislam.net

149వ అంశం: ప్రళయదినాన హజ్రె అస్వద్ తనను ముద్దాడిన వారి గురించి సాక్ష్యం చెబుతుంది. (తిర్మిజీ-సహీ)

150వ అంశం: హజ్రె అస్వద్ మీద సజ్దా చేయటం మస్నూన్. (ఇబ్నె ఖుజైమా)

151వ అంశం: హజ్రె అస్వద్ మీద కన్నీరు కార్చటం మస్నూన్. (ముస్తద్రక్ హాకిమ్)

152వ అంశం: రుక్నెయమానీ మరియు హజ్రె అస్వద్‌ల మధ్య رَبَّنَا آتِنَا فِي الدُّنْيَا حَسَنَةً وَفِي الْآخِرَةِ حَسَنَةً وَقِنَا عَذَابَ النَّارِ سورة البقرة

"రబ్బనా ఆతినా ఫిద్దున్‌యా హసనతన్ వఫిల్ ఆఖిరతి హసనతన్ వఖినా అజాబన్నార్" అని ప్రార్థించటం మస్నూన్. (అబూదావూద్-హసన్)

153వ అంశం: హతీమ్ కూడా దైవగృహంలో (పైకప్పులేని) భాగమే కనుక దాని వెలుపలి నుంచి తవాఫ్ చేయాలి. (ఇబ్నె ఖుజైమా-సహీ)

154వ అంశం: తవాఫ్ సందర్భంలో ఖురాన్ పారాయణం,

https://teluguislam.net

'సుబ్‌హానల్లాహ్ లా ఇలాహ ఇల్లల్లాహ్' అని పలకటం, దేవుణ్ణి ప్రార్థించటం, ఆయన్ని స్మరించటం చేయాలి. (ఇబ్నెఖుజైమా-సహీ)

155వ అంశం: తవాఫ్ సందర్భంలో అవసరమనుకుంటే ఇతరులతో మాట్లాడవచ్చు. (నసాయి-సహీ)

156వ అంశం: తవాఫ్ చేసినప్పుడు షరీఅత్ పరమైన ఆటంకం ఎదురయితే ఉదా:- ఫర్జ్ నమాజ్ మొదలయితే చేస్తున్న తవాఫ్‌ను మధ్యలో ఆపేయవచ్చు. (ఫిక్‌హుస్సున్నహ్)

157వ అంశం: తవాఫ్‌ను మధ్యలో ఆపేయవలసి వచ్చినప్పుడు ఆటంకం తొలగిపోయిన తర్వాత మొదటి ప్రదక్షిణాలను పరిగణనలోకి తీసుకొని మిగతా ప్రదక్షిణాలను పూర్తి చేసుకోవాలి. (ఫిక్‌హుస్సున్నహ్)

158వ అంశం: మిగతా ప్రదక్షిణాలను తవాఫ్ ఆపిన చోటు నుంచే మొదలెట్టాలి. (ఫిక్‌హుస్సున్నహ్)

159వ అంశం: తవాఫ్‌కు సంబంధించిన నమాజులోని మొదటి రకాతులో 'కాఫిరూన్' సూరా

https://teluguislam.net

రెండో రకాతులో 'ఇఖ్‌లాస్' సూరా పఠించటం మసూన్. (తిర్మిజీ-సహీ)

160వ అంశం: మస్జిదె హరామ్‌లో దైవగృహ తవాఫ్ మరియు నమాజ్ (నిషిద్ధ) వేళల్లో కూడా చేయవచ్చు. (నసాయి-సహీ)

గమనిక : సూర్యోదయం, సూర్యుడు వాలటం, సూర్యాస్తమయం ఈ మూడూ నిషిద్ధ వేళల క్రిందికి వస్తాయి.

161వ అంశం: ఉమ్రా యాత్రికుడు తవాఫె ఉమ్రా మొదలు పెట్టక ముందే తల్బియహ్ పలకటం ఆపేయాలి. (తిర్మిజీ-సహీ)

162వ అంశం: తవాఫ్ పూర్తి చేసుకున్నాక జమ్‌జమ్ నీరు సేవించటం, కాసిన్ని నీళ్లు తలమీద పోసుకోవటం అభిలషణీయం.

(ముస్నదె అహ్మద్)

163వ అంశం: జమ్‌జమ్ నీరు భూమ్మీద ఉన్న నీళ్లన్నిటి కంటే ఉత్తమ నీరు.

(తబ్రానీ-హసన్)

https://teluguislam.net

164వ అంశం: జమ్‌జమ్ జలం సేవించే ముందు చేయబడిన ప్రార్థన అంగీకరించ బడుతుంది.

(ఇబ్నెమాజా-సహీ)

165వ అంశం: హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అబ్బాస్ (రజి) జమ్‌జమ్ జలం సేవించే ముందు

اَللّٰهُمَّ اِنِّيْ اَسْئَلُكَ عِلْمًا نَافِعًا وَّرِزْقًا وَّاسِعًا وَّشِفَاءً مِنْ كُلِّ دَاءٍ (مستدرك حاكم)

"అల్లాహుమ్మ ఇన్నీ అస్‌అలుక ఇల్మన్ నాఫిఅన్ వరిజ్‌ఖన్ వాసిఅన్ వ షిఫాఅన్ మిన్ కుల్లి దాయిన్" అని ప్రార్థించేవారు.

(ముంజిరీ)

166వ అంశం: హజ్రత్ జాబిర్ (రజి) జమ్‌జమ్ జలం సేవించే ముందు

مَاءُ زَمْزَمَ لِمَا شُرِبَ لَهُ وَهَذَا اَشْرَبُهُ بِعَطَشِ يَوْمَ الْقِيَامَةِ ثُمَّ شَرِبَ

"మావు జమ్‌జమ లిమా షురిబ లహూ వ హాజా అష్‌రిబుహూ బిఅతషి యౌమల్ ఖియామతి" అని ప్రార్థించేవారు.

(ముస్నదెఅహ్మద్)

167వ అంశం: జమ్‌జమ్ జలం సేవించిన తర్వాత ముల్తజిమ్‌ను చుట్టేసుకొని ప్రార్థన చేయటం

https://teluguislam.net

అభిలషణీయం. (ఫిక్‌హుస్సున్నహ్)

168వ అంశం: ఒకవేళ హజ్ యాత్రికుడు తవాఫె ఇఫాజా ఆచరించక ముందే చనిపోయిన పక్షంలో అతని మిత్రులెవరూ అతని మిగతా హజ్ (అంటే తవాఫె జియారత్) పూర్తి చేయవలసిన అవసరం లేదు. (నసాయి-సహీ)

169వ అంశం: ఎవరికైనా తాను చేసిన తవాఫ్ ప్రదక్షిణాల సంఖ్యలో సందేహమొస్తే తక్కువ సంఖ్యను పరిగణనలోకి తీసుకొని మిగతా ప్రదక్షిణాలతో తవాఫ్‌ను పూర్తి చేసుకోవాలి. (ఇబ్నెమాజా-సహీ)

తవాఫ్‌కు సంబంధించి సున్నత్ ద్వారా రుజువు కాని విషయాల

1) తవాఫ్ కోసం نَوَيْتُ طَوَافِى هٰذَا "నవైతు తవాఫీ హాజా" అనే పలుకులతో సంకల్పించుకోవటం.

2) హజ్రె అస్వద్‌ను ముద్దాడినప్పుడు నమాజ్‌లో మాదిరిగా

https://teluguislam.net

రెండు చేతులూ పై కెత్తటం.

3) హజ్రె అస్వద్‌ను ముద్దాడిన తర్వాత اَللّٰهُمَّ اِيْمَانًا بِكَ وَتَصْدِيْقًا بِكِتَابِكَ وَعَلٰى سُنَّةِ نَبِيِّكَ "అల్లాహుమ్మ ఈమానన్ బిక వ తస్‌దీఖన్ బికితాబిక వ అలా సున్నతి నబియ్యిక" అని పలకటం.

4) తవాఫ్ చేసినప్పుడు ఛాతీ మీద చేతులు కట్టు కోవటం.

5) దైవగృహ ద్వారం ముందు اَللّٰهُمَّ اِنَّ الْبَيْتَ بَيْتُكَ الْحَرَمِ نَبِيِّكَ. "అల్లాహుమ్మ ఇన్నల్ బైత బైతుక వల్ హరమ హరము నబియ్యిక...." అని పలకటం.

6) తవాఫ్ చేసేటప్పుడు

اَللّٰهُمَّ اجْعَلْهُ حَجًّا مَبْرُوْرًا وَذَنْبًا مَغْفُوْرًا وَسَعْيًا مَشْكُوْرًا وَتِجَارَةً لَنْ تَبُوْرَ يَا عَزِيْزُ يَا غَفَّارُ

"అల్లాహుమ్మజ్ అల్‌హు హజ్జన్ మబ్‌రూరన్ వ జన్‌బన్ మగ్‌ఫూరన్ వసాయన్ మష్కూరన్ వ తిజారతన్ లన్ తబూర్ యా అజీజు యా గఫ్ఫూర్" అని పలకటం.

7) తవాఫ్ చేసేటప్పుడు రుక్నె షామీనిగాని రుక్నె ఇరాఖీని గాని లేక ముఖామె ఇబ్రాహీమ్‌నుగాని ముద్దాడటం.

8) వర్షంలో తడుస్తూ తవాఫ్ చేస్తే గతంలో జరిగిన

https://teluguislam.net

పాపాలన్నీ క్షమించబడతాయని భావించటం.

9) తవాఫ్ చేసేటప్పుడు రుక్నెయమానీని ముద్దాడటం.

10) రుక్నెయమానీని అంటుకున్న తర్వాత (హజ్రె అస్వద్ మాదిరిగా) చేతులెత్తి ముద్దాడటం.

11) రద్దీ మూలంగా రుక్నెయమానీని అంటుకోలేకపోయిన పక్షంలో హజ్రె అస్వద్‌ను చేసినట్లు దూరం నుంచి దాన్ని సైగతో ముద్దాడటం.

12) రుక్నెయమానీ అంటుకున్నప్పుడు హజ్రె అస్వద్‌కు లాగా

بسم الله' الله اكبر

"బిస్మిల్లాహి అల్లాహు అక్బర్" అని పలకటం.

13) రద్దీ మూలంగా హజ్రె అస్వద్‌ను అంటుకోలేక పోయిన పక్షంలో దూరం నుంచి చేత్తో సైగ చేసి చేతిని ముద్దాడటం.

14) హజ్రె అస్వద్‌ను ముద్దాడటం కోసం ఇమామ్ కంటే ముందు సలాం చేసి నమాజ్ ముగించటం.

15) హజ్రె అస్వద్‌ను ముద్దాడేటప్పుడు అరవటం.

16) తవాఫ్‌లోని మొదటి, రెండవ, మూడవ, నాల్గవ, ఐదవ,

https://teluguislam.net

ఆరవ, ఏడవ ఇలా ప్రతి ప్రదక్షిణానికి వేర్వేరు దుఆలు పఠించటం.

17) తవాఫె ఉమ్రాలోని అన్ని ప్రదక్షిణాల్లోనూ రమ్ల్ చేయటం.

18) తవాఫ్‌కు సంబంధించిన రెండు రకాతుల నమాజును హజ్రె అస్వద్ ఎదురుగా నేలమీద ఉండే నల్లరాతి వరుస దగ్గరే చేయటం.

19) హజ్రె అస్వద్‌ను లేక దైవగృహాన్ని లేక దాని ముసుగును పట్టుకొని ఆ చేతులతో శరీరాన్ని స్పృశించుకోవటం. దానివల్ల ఉపశమనమో, శుభమో కలుగుతుందని నమ్మటం.

20) హజ్రె అస్వద్‌ను ముద్దాడటం కోసం చాలాసేపటి వరకు దాని ఎదురుగా నించొని నిరీక్షించటం. రఫెయదైన్ లాగా మాటిమాటికీ చేతులెత్తటం. మాటిమాటికీ

بسم الله الله اكبر

"బిస్మిల్లాహి అల్లాహు అక్బర్" అని పలుకుతూ ఉండటం.

21) తవాఫ్ చేస్తున్నవారు బిగ్గరగా దుఆలు చేయటం, వారి

https://teluguislam.net

వెనుక హజ్ గ్రూపులోని మిగతా హాజీలు వాటిని బిగ్గరగా పునశ్చరించటం.

22) రద్దీగా ఉన్నప్పుడు మఖామె ఇబ్రాహీమ్ దగ్గర తవాఫ్ నమాజ్ చేయటం కోసం ఒకర్నొకరు తోసుకోవటం.

హాజీ (హజ్ యాత్రికుడు) తప్పనిసరిగా ఎన్ని తవాఫ్‌లు చేయాలి

170వ అంశం: హజ్జె ఇఫ్రాద్ చేసే వ్యక్తి (ముఫ్రిద్) రెండు తవాఫ్‌లు చేయటం వాజిబ్. ఒకటి తవాఫె ఇఫాజా. రెండోది తవాఫె విదా. (బుఖారీ)

171వ అంశం: హజ్జె ఖిరాన్ చేసే వ్యక్తి (ఖారిన్) మూడు తవాఫ్‌లు చేయటం వాజిబ్. ఒకటి ఉమ్రా తవాఫ్. రెండోది హజ్ తవాఫు. మూడోది విదా (వీడ్కోలు) తవాఫు. (బుఖారీ)

172వ అంశం: హజ్జె తమత్తొ చేసే వ్యక్తి (ముతమత్తి) కూడా మూడు తవాఫ్‌లు చేయటం వాజిబ్. మొదటిది ఉమ్రా ఇహ్రామ్ కోసం. దీన్ని 'తవాఫె ఉమ్రా' అని అంటారు. రెండోది,

https://teluguislam.net

హజ్ ఇహ్రామ్ కోసం. దీన్ని 'తవాఫె జియారత్' అని పిలుస్తారు. మూడోది తవాఫె విదా (వీడ్కోలు తవాఫ్). (బుఖారీ)

'సయీ'కి సంబంధించిన విషయాలు

173వ అంశం: సఫా, మర్వాల మధ్య సయీ చేయటానికి 'వుజూ' అవసరం లేదు. కాని వుజూతో ఉండి సయీ చేయటం ఉత్తమం. (ముస్లిం)

174వ అంశం: బహిష్టులో ఉన్న స్త్రీ కూడా సయీ చేయ వచ్చు. (ముస్లిం)

గమనిక: ప్రస్తుత కాలంలో సఫా మర్వా (కొండ ప్రాంతాలు) మస్జిదె హరామ్‌లో కలిసి పోయాయి. కనుక బహిష్టు స్త్రీ గుస్ల్ చేసిన తర్వాతే సయీ చేయాలి.

175వ అంశం: సయీ అనేది హజ్ లేక ఉమ్రాలో చాలా ముఖ్యమైన అంశం. కనుక దీన్ని ఆచరించక పోతే హజ్ గాని ఉమ్రాగాని నెరవేరదు. (ఇబ్నెఖుజైమా-సహీ)

https://teluguislam.net

176వ అంశం:	సఫా, మర్వాల మధ్య సయీ చేయటానికి వెళ్ళే ముందు హ(జె అస్వద్‌ను ముద్దాడి వెళ్ళటం మస్నూన్. (తిర్మిజీ-సహీ)
177వ అంశం:	తవాఫ్ పూర్తి చేసుకున్న తర్వాత సయీ చేయటానికి సఫా ద్వారం గుండా ముందు సఫా కొండమీదికి వెళ్ళాలి. దారిలో إِنَّ الصَّفَاءَ وَالْمَرْوَةَ مِنْ شَعَائِرِ اللّٰهِ پڑھنی چاہیے۔ "ఇన్నస్సఫా వల్ మర్వత మిన్ షఆయిరిల్లాహి" అన్న ఖురాన్ సూక్తిని పఠించాలి. (ముస్లిం)
178వ అంశం:	సఫా కొండ పైనుంచి దైవగృహం కాన వచ్చేంత ఎత్తు వరకూ ఎక్కాలి. (ముస్లిం)
179వ అంశం:	సఫా కొండమీద ఖిబ్లాకు అభిముఖంగా నిలబడి దుఆ కోసం చేతులు పైకెత్తి "అల్లాహు అక్బర్" అని మూడుసార్లు అనాలి.
180వ అంశం:	మూడుసార్లు اللّٰهُ أَكْبَرُ 'అల్లాహు అక్బర్' అని అన్న తర్వాత

https://teluguislam.net

لَا إِلَهَ إِلَّا اللَّهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ لَهُ الْمُلْكُ وَلَهُ الْحَمْدُ وَهُوَ عَلَى كُلِّ شَيْءٍ قَدِيرٌ لَا إِلَهَ إِلَّا اللَّهُ وَحْدَهُ أَنْجَزَ وَعْدَهُ وَنَصَرَ عَبْدَهُ وَهَزَمَ الْأَحْزَابَ وَحْدَهُ ثُمَّ دَعَا

"లా ఇలాహ ఇల్లల్లాహు వహ్దహూ లా షరీక లహూ లహుల్ ముల్కు వలహుల్ హమ్దు వ హువ అలా కుల్లి షైయిన్ ఖదీర్. లా ఇలాహ ఇల్లల్లాహు వహ్దహూ అన్జజ వాదహూ వ నసర అబ్దహూ వ హాజమల్ అహ్జాబ వహ్దహ్" అని మూడుసార్లు పలకాలి. ఈ మధ్యలో తమ కోసం కూడా ప్రార్థించుకోవాలి. (ముస్లిం)

181వ అంశం: సఫా కొండ దిగి మర్వా కొండవైపు వెళ్ళేటప్పుడు ఆకుపచ్చని స్తంభాల మధ్య వడివడిగా నడవాలి.

182వ అంశం : మర్వా కొండపైకి ఎక్కినప్పుడు, ఎక్కిన తర్వాత సఫా కొండపైన చేసినట్లుగానే చేయాలి. (ముస్లిం)

183వ అంశం :ఆకుపచ్చని స్తంభాల మధ్య పరుగెత్తాలన్న ఆదేశం పురుషులకు మాత్రమే పరిమితం.

https://teluguislam.net

స్త్రీలకు ఆ ఆజ్ఞ లేదు. (ముస్నదె షాఫయీ)

184వ అంశం: వృద్ధాప్యం లేక వ్యాధిమూలంగా ఆకుపచ్చని స్తంభాల మధ్య వడివడిగా నడవలేక పోయినా ఫర్వాలేదు.

(ఇబ్నె ఖుజైమా-సహీ)

185వ అంశం: సయీ చేసేటప్పుడు అత్యధికంగా తస్బీహ్ లు పఠించాలి. లా ఇలాహ ఇల్లల్లాహ్ అని పలకాలి, దైవాన్ని స్తుతించాలి.

(ఇబ్నె ఖుజైమా-సహీ)

186వ అంశం: సఫా మర్వాల మధ్య ఏడుమార్లు నడిస్తే ఒక సయీ పూర్తయినట్లు.

(ఇబ్నె ఖుజైమా-సహీ)

గమనిక: సఫా నుంచి మర్వా వరకు వస్తే అది ఒక 'మారు' అవుతుంది. తిరిగి మర్వా నుంచి సఫా వరకు నడిస్తే అది రెండవ 'మారు'. ఈ విధంగా సఫా నుంచి మొదలెడితే ఏడవమారు 'మర్వా' దగ్గర పూర్తవుతుంది.

https://teluguislam.net

187వ అంశం: ఏదయినా కారణం చేత సయీ పూర్తి చేయకముందే మధ్యలో ఆపేయవలసి వస్తే ఆ కారణం తొలగిపోయిన తర్వాత ఆపేసిన చోటు నుంచే మిగతా సయీని పూర్తి చేయాలి. (సయీద్ బిన్ మన్సూర్)

గమనిక: సయీ చేస్తున్నప్పుడు ఫర్జ్ నమాజ్ ప్రారంభమైతే సయీని ఆపి ఫర్జ్ నమాజ్ ఆచరించాలి. నమాజ్ తర్వాత సయీ ఆపిన చోటు నుంచే దాన్ని తిరిగి ప్రారంభించాలి.

188వ అంశం: షరీఅత్ దృష్టిలో ఆమోదయోగ్యమైన కారణం ఏదైనా ఉంటే వాహనం మీద నుంచి కూడా సయీ చేయవచ్చు.

(షర్హుస్సున్నహ్)

గమనిక: ఎవరైనా మరొకర్ని ఎత్తుకొని సయీ చేస్తూ తామిద్దరూ సయీ చేస్తున్నట్లు సంకల్పించు కుంటే ఏకకాలంలోనే వారిద్దరి సయీ నెరవేరుతుంది. - ఇన్షాఅల్లాహ్

https://teluguislam.net

189వ అంశం: దైవగృహం చుట్టూ తవాఫ్ చేసిన తర్వాత సయీ చేయటంలో ఆలస్యమయినా ఫర్వా లేదు. (ఫిక్‌హుస్సున్నహ్)

190వ అంశం: ఎవరికయినా సయీ లేక తవాఫ్ ప్రదక్షిణాల సంఖ్యలో సందేహం కలిగితే వారు తక్కువ సంఖ్యను పరిగణనలోకి తీసుకొని మిగతా సయీ లేక తవాఫ్‌ను పూర్తి చేయాలి. (ఇబ్నెమాజా-సహీ)

గమనిక: ఇక్కడ ఒక విషయం గమనార్హం. నమాజులో పూర్తి చేసిన రకతుల సంఖ్యలో గనక సందేహమొస్తే తక్కువ సంఖ్యను పరిగణన లోకి తీసుకొని చివర్లో సహూ సజ్దా చేయ వలసి ఉంటుంది. కాని సయీ లేక తవాఫ్ ప్రదక్షిణాల సంఖ్యలో సందేహ మొచ్చి నప్పుడు మాత్రం తక్కువ సంఖ్యను పరి గణనలోకి తీసుకొని తవాఫ్ లేక సయీని పూర్తి చేసుకున్న తర్వాత ఎలాంటి ఫిద్‌యా గాని ఖుర్బానీ గాని ఇవ్వాల్సిన అవసరం లేదు.

https://teluguislam.net

191వ అంశం: ఉమ్రా లేక హజ్జె తమత్తూ చేస్తున్నవారు శిరోజాలను కత్తిరించుకున్న తర్వాత లేక తల గొరిగించుకున్న తర్వాత ఇహ్రామ్ దీక్షను విరమించాలి. (నసాయి, ముస్లిం)

192వ అంశం: హజ్జెఖిరాన్ చేస్తున్న వారు మాత్రం సయీ తర్వాత వెంట్రుకలూ కత్తిరించుకోకూడదు ఇహ్రామ్ దీక్ష కూడా విరమించరాదు. ఇహ్రామ్ స్థితిలోనే ఉండి హజ్ దినాల కోసం నిరీక్షించాలి. (నసాయి, ముస్లిం)

193వ అంశం: ఉమ్రా చేస్తున్నవారు వెంట్రుకలు కత్తిరించు కున్న తర్వాత ఇహ్రామ్ దీక్షను విరమించాలి. (బుఖారీ)

194వ అంశం: ఇహ్రామ్ దీక్షను విరమించటంతోనే ఉమ్రా పూర్తవుతుంది. (బుఖారీ)

గమనిక : హజ్జె తమత్తూ చేసేవాళ్లు ఉమ్రా పూర్తి చేసుకున్న తర్వాత హజ్ దినాల కోసం నిరీక్షిస్తూ ఉండాలి.

195వ అంశం: ఖిరాన్ (హజ్ ఉమ్రా రెండూ కలిపి చేస్తున్న

https://teluguislam.net

యా(త్రికుడు) జుల్‌హిజ్జా మాసపు 8వ తేదీన మినాకు వెళ్ళేముందు హజ్‌కు సంబంధించిన 'సయీ'ని నెరవేర్చవచ్చు.

(అబూదావూద్-సహీ)

సయీకు సంబంధించి సున్నత్ ద్వారా రుజువు కాని విషయాలు

1) సఫా మర్వా కొండల మీద నిలబడి దుఆ చేయటం కోసం గోడల వరకూ చేరుకోవటం.

2) సయీ చేసేటప్పుడు

رب اغفر وارحم وتجاوز عما تعلم انك انت الاعز الاكرم

"రబ్బిగ్‌ఫిర్ వర్‌హమ్ వ తజావజు అమ్మా తాలము ఇన్నక అంతల్ అయిజ్జుల్‌ఇక్రామ్" అని పలకటం.

3) సఫా నుండి మర్వా వరకు, తిరిగి మర్వా నుండి సఫా వరకు మొత్తం కలిపి ఒక పరుగుగా భావించటం.

4) సయీలోని మొదటి, రెండవ, మూడవ, నాల్గవ, ఐదవ, ఆరవ, ఏడవ పరుగుల్లో వేర్వేరుగా బహుళ ప్రచారంలో ఉన్న దుఆలు పఠించటం.

https://teluguislam.net

5) సయీ తర్వాత రెండు రకాతుల నఫిల్ నమాజు చేయటం.

6) సఫా మర్వా కొండల మీద ఖిబ్లాకు అభిముఖంగా నిలబడి దుఆ చేసే ముందు రఫేయద్దైన్ లాగా చేతులు పైకెత్తటం.

7) సఫా నుంచి మర్వా వరకు దారి పొడుగునా సాధారణ నడక నడవకుండా పరుగెత్తటం.

హజ్ యాత్రికుడు తప్పనిసరిగా ఎన్ని సయీలు చేయాలి?

196వ అంశం: హజ్జె తమత్తూ చేసే యాత్రికులు రెండు సయీలు చేయటం వాజిబ్. మొదటి సయీ ఉమ్రాకు సంబంధించినది. ఉమ్రా కోసం మక్కా చేరుకోగానే అది ఆచరించ బడుతుంది. రెండవ సయీ హజ్‌కు సంబంధించినది. ఇది ఖుర్బానీ రోజు (అంటే జుల్‌హిజ్జా మాసపు 10వ తేదీన) తవాఫె జియారత్ తర్వాత ఆచరించబడుతుంది.

(ఇబ్నెఖుజైమా-సహీ)

https://teluguislam.net

197వ అంశం: హజ్జె ఇఫ్రాద్ చేసే యాత్రికులు కేవలం ఒక సయీ చేయటం మాత్రమే వాజిబ్. అది ఖుర్బానీ రోజున తవాఫె జియారత్ తర్వాత ఆచరించబడుతుంది. (ముస్లిం)

198వ అంశం: హజ్జె ఖిరాన్ చేసే యాత్రికులు రెండు సయీలు చేయటం వాజిబ్. వాటిలో ఒకటి ఉమ్రాకు సంబంధించినది. రెండోది హజ్‌కు సంబంధించినది. (ముస్లిం)

199వ అంశం: ఖారిన్ (హజ్జె ఖిరాన్ చేసే వ్యక్తి గనక) సయీ చేసేటప్పుడు ఉమ్రా మరియు హజ్ రెండింటి సంకల్పంతో ఒక సయీ చేసినా చాలు. రెండు వేర్వేరు సయీలు చేయ వలసిన అవసరం లేదు. (ముస్లిం)

గమనిక : హజ్జె ఖిరాన్ మరియు హజ్జె ఇఫ్రాద్‌కు సంబంధించిన సయీని సౌకర్యం నిమిత్తం జుల్‌హిజ్జా మాసపు 8వ తేదీన 'మినా'కు వెళ్ళే ముందు కూడా చేసుకోవచ్చు.

https://teluguislam.net

హజ్ దినాలు జిల్‌హిజ్జా, 8వ తేది (తర్వియా దినపు) వివరాలు

200వ అంశం: ఉమ్రా యాత్ర పూర్తి చేసుకొని ఇహ్రామ్ దీక్ష విరమించి ఉన్న బయటి హజ్ యాత్రికులు (అంటే హజ్జెతమత్తూ చేస్తున్నవాళ్లు), మీఖాత్ పరిధుల్లో స్థిరనివాసముంటూ హజ్ యాత్ర చేయాలనుకుంటున్నవారు జుల్ హిజ్జా మాసపు ఎనిమిదో తేదీన తాము నివాసముంటున్న చోటు నుంచే ఇహ్రామ్ దీక్షబూనాలి.

(ముస్లిం)

గమనిక : హజ్జె ఇఫ్రాద్, హజ్జె ఖిరాన్ చేయాలను కుంటున్న బయటి హాజీలు మీఖాత్‌కు చేరుకొని ఉండాలి.

201వ అంశం: జుల్‌హిజ్జా మాసపు 8వ తేదీన జుహ్ర్ నమాజుకు ముందు మినా చేరుకోవటం మసూన్. (ముస్లిం)

202వ అంశం: మక్కా నుండి మినాకు వాహనం మీద

https://teluguislam.net

వెళ్ళవచ్చు. (ముస్లిం)

203వ అంశం: జుల్‌హిజ్జా మాసపు 8వ తేదీన జుహ్ర్ నమాజుకు ముందు మినా చేరుకోవటం, అక్కడ ఐదు నమాజులు చేయటం సున్నత్, వాజిబ్ కాదు. (ముంజిరీ, ఫిఖ్‌హుస్సున్నహ్)

204వ అంశం: మినాలో జుల్‌హిజ్జా మాసపు 8వ తేదీన జుహ్ర్, అస్ర్, మగ్రిబ్, ఇషా మరియు 9వ తేదీన ఫజ్ర్ నమాజు మొత్తం ఐదు నమాజులు పూర్తి చేయటం మస్నూన్, వాజిబ్ కాదు. (ముస్లిం)

గమనిక: ఎవరైనా జుల్‌హిజ్జా మాసపు 8వ తేదీన మినా వెళ్ళలేక 9వ తేదీన నేరుగా అరఫాత్‌కు చేరు కున్నా తప్పులేదు. దానికి గాను ఎలాంటి బలిగాని ఫిద్‌యాగాని ఇవ్వాల్సిన అవసరం లేదు.

205వ అంశం: హజ్ చేస్తున్నప్పుడు స్థానికులయినా పరదేశీయులైనా మినా, అరఫాత్, ముజ్దలఫా

https://teluguislam.net

ప్రతి చోటా నమాజులన్నీ ఖస్ర్ చేసుకోవాలి. (ముస్లిం)

గమనిక: దైవప్రవక్త (సల్లం) తాను హజ్ చేసినప్పుడు జుల్‌హిజ్జా మాసపు 4వ తేదీన మక్కా చేరుకున్నారు. 5, 6, 7వ తేదీ వరకూ మక్కాలో బసచేశారు. 8వ తేదీన మినాలో ఆగారు. 9వ తేదీన అరఫాత్ మరియు ముజ్దలఫాలలో బసచేశారు. 10, 11, 12, 13 వ తేదీ వరకూ మినాలో బస చేశారు. తిరిగి 14వ తేదీన మదీనాకు పయనమయ్యారు. ఈ విధంగా దైవప్రవక్త (సల్లం) మక్కాలో పది రోజులు బసచేశారు. ఈ పది రోజుల్లో ప్రతి చోటా ఆయన ఖస్ర్ నమాజే చేశారు.

206వ అంశం: హజ్ సందర్భంగా దైవప్రవక్త (సల్లం) స్థానికులకు మినా, అరఫాత్, ముజ్దలఫాల్లో ఎక్కడా ఖస్ర్ కాకుండా పూర్తి నమాజ్ చేయమని ఆదేశించినట్లు హదీసుల్లో దాఖలాలు లేవు.

207వ అంశం: ఏ హాజీ అయినా తన సౌకర్యం కోసం

https://teluguislam.net

జుల్‌హిజ్జామాసపు 8వ తేదీన మినాకు వెళ్ళేముందు హజ్‌కు సంబంధించిన సయీ చేయదలచుకుంటే చేసుకోవచ్చు. (అబూదావూద్)

208వ అంశం: జుల్‌హిజ్జా 8వ తేదీన మినాకు వెళ్ళే ముందు తవాఫె ఇఫాజా చేయటానికి సున్నత్‌లో ఆధారం లేదు.

జుల్‌హిజ్జా 9వ తేదీ (అరఫారోజు)కి సంబంధించిన విషయాలు

209వ అంశం: జుల్‌హిజ్జా 9వ తేదీన (అరఫారోజు) సూర్యోదయం తర్వాత మినా నుంచి అరఫాత్‌కు బయలుదేరాలి. (ముస్లిం)

210వ అంశం: మినా నుంచి అరఫాత్‌కు వెళ్ళేటప్పుడు అల్లాహు అక్బర్ అని, లా ఇలాహ ఇల్లల్లాహ్ అనీ చెప్పటం, తల్బియా పఠించటం మసూన్. (ముస్లిం)

211వ అంశం: మినా నుండి నేరుగా అరఫాత్ మైదానానికి వెళ్ళే బదులు ముందుగా వాదియె నిమ్రాలో

https://teluguislam.net

మిట్టమధ్యాహ్నం దాటే వరకూ ఆగటం మసున్నూన్. (ముస్లిం)

212వ అంశం: సూర్యుడు నెత్తి నుండి వాలిన తర్వాత మస్జిదె నిమ్రాలో ముందు ఇమామ్ ఇచ్చే ఉపన్యాసం విని ఆ తర్వాత ఒకసారి అజాన్ ఇచ్చి రెండు ఇఖామత్‌లతో జుహ్ర్ అస్ర్ నమాజులను కలిపి చేయటం, వాటిని ఖస్ర్ చేయటం మసున్నూన్. (ముస్లిం)

213వ అంశం: ఆ రెండు నమాజుల మధ్య ఎలాంటి నఫిల్ లేక సున్నత్ నమాజులు గాని చేయరాదు. (ముస్లిం)

214వ అంశం: జుహ్ర్, అసర్ నమాజులు చేసిన తర్వాత అరఫాత్ స్థలానికి వెళ్ళటం మసున్నూన్. (ముస్లిం)

215వ అంశం: సూర్యుడు నెత్తి నుండి వాలక ముందు అరఫాత్‌కు చేరుకోరాదు. (ముస్లిం)

https://teluguislam.net

గమనికలు : (1) మినా నుండి వాదియె నిమ్రా (లేక వాదియె ఉర్నా)కు వెళ్ళి అక్కడ సూర్యుడు నెత్తి నుండి వాలే వరకూ ఆగటం. సూర్యుడు వాలిన తర్వాత వాదియె అరఫాత్‌లోకి ప్రవేశించటం ఉత్తమం. కాని ఒకవేళ రద్దీ మూలంగా ఎవరైనా అలా చేయకపోయినా ఫర్వాలేదు. (2) దైవప్రవక్త (సల్లం) చేసిన అంతిమ హజ్‌లో అరఫా రోజున శుక్రవారం వచ్చింది. ఆ రోజు దైవప్రవక్త (సల్లం) రెండు రకాతుల నమాజ్ చేశారు. కాని రెండు రకతుల్లోనూ ఆయన ఖుర్‌ఆన్ పారాయణం బిగ్గరగా చేయలేదు. అంటే దైవప్రవక్త (సల్లం) చేసింది జుమా నమాజ్ కాదు, జుహ్రాకు సంబంధించిన ఖస్ర్ అన్నమాట! (3) ఎవరికయినా హజ్ ఇమామ్‌తో పాటు సామూహికంగా ఆ నమాజులు చేసే అవకాశం లభించకపోతే వారు తమ గుడారాల్లోనే ఆ రెండు నమాజులను (జుహ్రా, అస్ర్‌లను) కలిపి ఖస్ర్‌గా చేసుకోవాలి. మనుషులు ఎక్కువ మంది ఉంటే వాటిని సామూహికంగానే కలిపి చేసుకోవాలి. అంతేకాదు, వాటిని ఖస్ర్ కూడా చేయాలి. ఇదే సున్నత్ పద్ధతి. కనుక దీనికి విరుద్ధమైన పద్ధతులు అవలంబించకుండా జాగ్రత్తపడాలి. వాస్తవం అల్లాహ్‌కే బాగా తెలుసు.

https://teluguislam.net

216వ అంశం: స్థానికులు, పరదేశీయులైన అనుచరు లందరూ అరఫాత్ స్థలంలో దైవప్రవక్త (సల్లం) వెంట జుహ్ర్ మరియు అస్ర్ నమాజులను కలిపి, ఖస్ర్‌గా చేశారు. దైవప్రవక్త (సల్లం) స్థానికులకు పూర్తి నమాజు చేయమని ఆజ్ఞాపించినట్లు ఏ హదీసు ద్వారా రుజువు కాదు.

217వ అంశం: అరఫాలో ఆగటం విధి (ఫర్జ్.) దీనిని వదలిపెడితే హజ్ పూర్తి కాదు. ఫిద్‌యా లేక బలి ద్వారా కూడా ఆ లోటు తీరదు. (నసాయి-సహీ)

218వ అంశం: అరఫాలో ఆగవలసిన సమయం - జుల్ హిజ్జా 9వ తేదీన సూర్యుడు నెత్తి నుండి వాలినప్పటి నుంచి జుల్‌హిజ్జా 10వ తేదీ ఉషోదయం వరకు. (నసాయి-సహీ)

గమనికలు: (1) ఎవరయినా తెలియకనో లేక పొరపాటుగానో వాదియె అరఫాత్‌కు బదులు వాదియె నిమ్రాలో ఆగితే వారి

https://teluguislam.net

హజ్ నెరవేరదు. (2) ఒక వ్యక్తి అరఫాత్‌కు జుల్‌హిజ్జా 10వ తేదీన ఉషోదయం కంటే ఒక ఘడియ ముందు చేరుకున్నా అతని హజ్ నెరవేరుతుంది.

219వ అంశం: జుహ్ర్-అస్ర్ నమాజులు పూర్తి చేసుకున్న తర్వాత జబలె రహ్మత్ (పాత పేరు జబలె ఆలాల్) దగ్గర ఉఖూఫ్ చేయటం (అంటే అక్కడ ఆగి దుఆలు చేయటం) అభిలషణీయం. అయితే మొత్తం అరఫాత్ స్థలంలో ఎక్కడైనా ఉఖూఫ్ చేయవచ్చు. (ముస్లిం)

220వ అంశం: అరఫాత్ స్థలంలో ఉఖూఫ్ చేసినప్పుడు ఖిబ్లాకు అభిముఖంగా నిలబడటం మస్నూన్. (ముస్లిం)

221వ అంశం: అరఫాత్ స్థలంలో ఉఖూఫ్ చేసినప్పుడు చేతులెత్తటం మస్నూన్. (నసాయి-సహీ)

222వ అంశం: ఉఖూఫ్ కోసం జబలె రహ్మత్ పైకెక్కటం లేక దానివైపుకు తిరిగి నిలబడటానికి సున్నత్‌లో ఆధారం లేదు.

https://teluguislam.net

223వ అంశం: ఉఖూఫ్ కోసం అరఫాత్ స్థలానికి వెళ్ళటం అవసరం. (తహావీ)

224వ అంశం: ఎవరైనా పొరపాటునో లేక తెలియకనో వాదియె అరఫాత్‌కు బదులు వాదియె నిమ్రాలో ఉఖూఫ్ చేస్తే వారి హజ్ నెరవేరదు. (తహావీ-సహీ)

గమనిక : వాదియె అరఫాత్ మరియు వాదియె నిమ్రా రెండూ ఒకదానికొకటి ఆనుకొని ఉన్నాయి. గుర్తుంచుకోదగిన ఇంకో విషయం ఏమిటంటే, మస్జిదె నిమ్రాలోని ఒక భాగం వాదియె అరఫాత్‌లో ఉంటే మిగతా భాగం వాదియె నిమ్రాలో ఉంది. మస్జిదు లోపల బోర్డుల్లాంటివి ఉంచి ఆ స్థలాలను సూచించటం జరిగింది. కనుక హజ్ యాత్ర నిష్ఫలం కాకుండా ఉండాలంటే మస్జిదె నిమ్రాలో ఆగకముందే, ఆ విషయాన్ని పరిశీలించుకోవాలి.

225వ అంశం: అరఫాత్ స్థలం ప్రార్థన అంగీకరించబడే చోట్లలో అత్యుత్తమ చోటు. అరఫా రోజు ప్రార్థన అంగీకరించబడే దినాల్లో అత్యుత్తమ దినం.

https://teluguislam.net

226వ అంశం: అరఫాత్ స్థలంలో ప్రార్థించదగిన అత్యుత్తమ ప్రార్థన ఇది.

لَا إِلَهَ إِلَّا اللهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ لَهُ الْمُلْكُ وَلَهُ الْحَمْدُ وَهُوَ عَلَى كُلِّ شَيْءٍ قَدِيرٌ

'లా ఇలాహ ఇల్లల్లాహు వహ్దహు లా షరీక లహూ లహుల్ ముల్కు వలహుల్ హమ్దు వహువ అలాకుల్లి షైయిన్ ఖదీర్'.

(తిర్మిజీ-సహీ)

గమనిక : పైన పేర్కొనబడిన ప్రార్థన తప్ప దైవప్రవక్త (సల్లం) ఉఖూఫ్ చేసినప్పుడు ప్రార్థించిన ఇతర ప్రార్థనల వివరాలు హదీసుల్లో లభించవు. వాస్తవం అల్లాహ్‌కే బాగా తెలుసు.

227వ అంశం: అరఫా రోజు అగ్ని నుంచి విముక్తి పొందే రోజు. (ముస్లిం)

228వ అంశం: అరఫాత్ స్థలంలో ఉఖూఫ్ చేయటం కోసం గుస్ల్ చేయటానికి సున్నత్ ద్వారా రుజువు లభించదు.

229వ అంశం: అరఫాత్ స్థలంలో ఉండే హాజీలు అరఫా రోజు ఉపవాసం ఉండరాదు. హజ్ యాత్రి

https://teluguislam.net

కులు కానివారు ఆ ఉపవాసం ఉండ వచ్చు.
(తిర్మిజీ - ముస్లిం)

230వ అంశం: సూర్యాస్తమయం తర్వాత మగ్రిబ్ నమాజ్ చేయకుండానే అరఫాత్ నుండి ముజ్దలఫాకు వెళ్ళిపోవాలి. (ముస్లిం)

231వ అంశం: అరఫాత్ నుండి ముజ్దలఫాకు వెళ్ళేటప్పుడు హుందాగా సౌమ్యంగా ప్రశాంతంగా వెళ్ళటం అవసరం. (ముస్లిం)

గమనిక : అరఫాత్ స్థలం నుంచి సూర్యాస్తమయం కంటే ముందే బయలుదేరితే ఒక పశువుని ఖుర్బానీ ఇవ్వటం వాజిబ్ (తప్పనిసరి) అవుతుంది.

232వ అంశం: మినా నుంచి అరఫాత్‌కు, అరఫాత్ నుంచి ముజ్దలఫాకు వెళ్ళేటప్పుడు తల్బియా పఠించటం మస్నూన్. (నసాయి)

జుల్‌హిజ్జా 9వ తేదీ (ముజ్దలఫా రాత్రి)కి సంబంధించిన విషయాలు

233వ అంశం: జుల్‌హిజ్జా 9, 10కి మధ్యన ఉండే రాత్రిని

https://teluguislam.net

ముజ్దలఫాలో గడపటం వాజిబ్ (తప్పనిసరి). (ముస్లిం)

234వ అంశం: జుల్‌హిజ్జా 9వ తేదీన ముజ్దలఫాకు వెళ్ళి అక్కడ మగ్రిబ్, ఇషా నమాజుల్ని కలిపి, ఖస్ర్‌గా చేసుకోవాలి. (ముస్లిం)

235వ అంశం: ఆ రెండు నమాజుల మధ్య ఎలాంటి సున్నత్ లేక నఫిల్ నమాజు చేయరాదు. (ముస్లిం)

236వ అంశం: ఆ రెండు నమాజుల్ని ఒక అజాను, రెండు ఇఖామత్‌లతో చేయాలి. (ముస్లిం)

237వ అంశం: ముజ్దలఫా రాత్రిపూట జాగారం చేసి ఆరాధన చేయటానికి బదులు నిద్ర పోవటమే సున్నత్ పద్ధతి. (ముస్లిం)

238వ అంశం: ఫజ్ర్ నమాజ్ చేసుకున్న తర్వాత ఖిబ్లాకు అభిముఖంగా నిలబడి బాగా తెల్లారేవరకూ ఉఖూఫ్ చేయాలి. (ప్రార్థనలు చేస్తుండాలి). (ముస్లిం)

239వ అంశం: సూర్యాస్తమయానికి కాస్త ముందు ధవళ

https://teluguislam.net

రేఖలు వ్యాపించగానే ముజ్దలఫా నుంచి మినాకు బయలుదేరాలి.

240వ అంశం: (1) ఎవరైనా ముజ్దలఫాలో రాత్రి గడపలేక పోతే వారు ఒక పశువుని ఖుర్బానీ ఇవ్వాలి. (2) ముజ్దలఫా నుంచి సూర్యోదయం తర్వాత బయలుదేరి నందుకు ఎలాంటి బలిగాని ఫిద్‌యా గాని ఇవ్వాల్సిన అవసరం లేదు. (3) మష్ అరె హరామ్ మొత్తం ముజ్దలఫా క్రిందికే వస్తుంది. దైవప్రవక్త (సల్లం) ఉఖూఫ్ చేసింది అక్కడే. ప్రస్తుతం అక్కడ మస్జిద్ నిర్మించబడి ఉంది.

241వ అంశం: ముజ్దలఫాలో ఉన్నప్పుడు ఫజ్ర్ నమాజు ఇతర దినాల కంటే ముందుగా ఆచరించటం మస్నూన్.

(ముస్లిం)

242వ అంశం: ముజ్దలఫాలో ఫజ్ర్ నమాజు చేసుకోగలిగిన వ్యక్తి ముజ్దలఫాలో ఉఖూఫ్ చేసినట్లే. అతను ఎలాంటి ఫిద్‌యాగాని, బలిగాని ఇవ్వ

https://teluguislam.net

గమనిక :	ఏదయినా కారణం చేత ఇషా నమాజు చివరి వేళ వరకూ (అంటే అర్ధరాత్రి వరకూ) ముజ్దలఫా చేరుకోలేకపోయినవారు ముజ్దలఫా బయట తాము ఎక్కడుంటే అక్కడ మగ్రిబ్ మరియు ఇషా నమాజులను కలిపి చేసుకొని ఆ తర్వాత ముజ్దలఫా చేరుకోవాలి. (వాస్తవం అల్లాహ్‌కే బాగా తెలుసు).
243వ అంశం:	ముజ్దలఫా స్థలం మొత్తం మౌఖఫ్ (ఉఖూఫ్ చేయదగిన చోటు) గానే పరిగణించ బడుతుంది. హాజీలందరూ తమ తమ స్థావరాల్లోనే నించొని దుఆలు చేసుకోవచ్చు. అయితే మష్‌అరిల్ హరామ్‌లోని కొండ క్రింద (ఇప్పుడు అక్కడ ఒక మస్జిద్ ఉంది) నిలబడి దుఆలు చేస్తే ఇంకా మంచిది. (ముస్లిం)
244వ అంశం :	ముజ్దలఫాలో నిలబడి దుఆలు చేసేటప్పుడు ఖిబ్లాకు అభిముఖంగా నిలబడటం

https://teluguislam.net

చేతులు పైకెత్తటం మస్నూన్.
(ముస్లిం, నసాయి)

245వ అంశం: బలహీనులు, వ్యాధిగ్రస్తులు, పిల్లలు, ముసలివారు, స్త్రీలు అర్ధరాత్రి తర్వాత ముజ్దలఫా నుండి మినాకు వెళ్ళటానికి అనుమతి ఉంది. (ముస్లిం)

246వ అంశం: ముజ్దలఫా నుండి మినాకు వెళ్ళేటప్పుడు ప్రశాంతంగా, నింపాదిగా వెళ్ళాలి. కాని వాదియె ముహస్సర్ రాగానే త్వరగా నడిచి వెళ్ళాలి. (తిర్మిజీ-సహీ)

గమనిక : వాదియె ముహస్సర్ అనేది ముజ్దలఫా-మినాకు మధ్యన ఉన్న ఒక లోయ ప్రాంతం. ఏనుగుల వారి మీద దైవశిక్ష విరుచుకుపడింది ఈ లోయలోనే. కనుక దైవప్రవక్త (సల్లం) తన అనుచరుల్ని ఈ లోయగుండా త్వరగా వెళ్ళిపోవాలని ఆదేశించారు.

https://teluguislam.net

247వ అంశం: ముజ్దలఫా నుండి మినా వెళ్ళేటప్పుడు తక్బీర్ పలకటం మస్నూన్. (నసాయి)

248వ అంశం: ముజ్దలఫాలో ఉఖూఫ్ చేసిన తర్వాత మినాకు బయలుదేరే ముందు కేవలం జమ్రె అఖబాను కొట్టటం కోసం ముజ్దలఫా మైదానం నుంచి ఏడు రాళ్లు ఏరుకోవటం అభిలషణీయం. (నసాయి-సహీ)

జుల్‌హిజ్జా 10వ తేది (యౌమున్నహర్, ఖుర్బానీ దినపు) ముఖ్యాంశాలు

249వ అంశం: యౌమున్నహర్ (ఖుర్బానీదినాన) మినా చేరుకున్నాక అన్నిటికంటే ముందు (మక్కా వైపున ఉన్న జమ్రె అఖబాకు రాళ్లు కొట్టాలి. తర్వాత ఖుర్బానీ చేయాలి. ఆ తర్వాత క్షౌరం చేయించుకోవాలి. ఈ పనులన్నీ ముగిశాక మక్కా వెళ్ళి తవాఫె ఇఫాజా చేయాలి. (ముస్లిం)

250వ అంశం: ఖుర్బానీ రోజున జమ్రె అఖబాకు రాళ్లు కొట్టటం, ఖుర్బానీ చేయుటం, క్షౌరం

https://teluguislam.net

చేయించుకోవటం, తవాఫె జియారత్ చేయటం - వీటన్నిటిని వరుసగా పద్ధతి ప్రకారం చేయటం ఉత్తమం. కాని ఒకవేళ ఎవ్వరైనా తెలుసో తెలియకో లేక పొరపాటు వల్లనో ముందుది వెనక్కి వెనకది ముందు చేసినా అందులో తప్పు లేదు. (ముస్లిం)

251వ అంశం: హజ్‌ను 'హజ్జె అక్బర్' అనీ, ఖుర్బానీ రోజుని (జుల్ హిజ్జా 10వ తేదీని) యౌమె హజ్జె అక్బర్ అని అంటారు.(అబూదావూద్-సహీ)

252వ అంశం: అరబ్బులు ఉమ్రాను చిన్న హజ్‌గా వ్యవహరించేవారు. అందుకని దైవప్రవక్త (సల్లం) జుల్‌హిజ్జా మాసపు నిర్ణీత తారీకుల్లో నెరవేర్చబడే హజ్‌ను 'హజ్జె అక్బర్' అని పేర్కొన్నారు.

253వ అంశం: జుల్‌హిజ్జా మాసపు 10వ తేదీన మినాలో పండుగ నమాజ్ చేసే ఆచారానికి సున్నత్‌లో ఆధారాలు లేవు.

https://teluguislam.net

జమ్రె అఖబాకు రాళ్లు కొట్టటం

254వ అంశం: జమ్రె అఖబాకు రాళ్లు కొట్టటం వాజిబ్ (తప్పనిసరి). (ముస్లిం)

గమనిక : ఏదయినా కారణం చేత జమ్రె అఖబాకు రాళ్లు కొట్టకపోతే ఒక పశువుని ఖుర్బానీ చేయటం వాజిబ్ అవుతుంది.

255వ అంశం: జమ్రె అఖబాకు రాళ్లు కొట్టేముందు తల్బియా పఠించటం ఆపేయాలి.

(నసాయి-సహీ)

256వ అంశం: జమ్రె అఖబాకు రాళ్లు కొట్టటానికి ఉత్తమ సమయం సూర్యోదయం తర్వాత చాష్త్ నమాజ్ వేళ. కాని ఏదయినా కారణం చేత అప్పుడు కొట్టలేకపోతే జుల్‌హిజ్జా 11వ తేదీ సూర్యోదయం వరకూ ఆ పని చేయవచ్చు.

(నసాయి, ముస్లిం)

257వ అంశం: తష్రీఖ్ దినాల్లో (జుల్‌హిజ్జా మాసపు 11, 12, 13 తేదీల్లో) జమ్రాలకు రాళ్లు కొట్టే సమయం సూర్యుడు నెత్తి నుండి వాలి

https://teluguislam.net

నప్పటి నుండి సూర్యాస్తమయం వరకూ ఉంటుంది. (నసాయి, ముస్లిం)

గమనికలు : (1) కొలను చుట్టుప్రక్కల నేలమీద పడి వుండే కంకరరాళ్లను జమ్రాలను కొట్టటం కోసం ఉపయోగించవచ్చు. అయితే హౌజ్‌లో పడిపోయిన రాళ్లను మాత్రం ఉపయోగించరాదు. (2) హాజీ విసిరే రాయి జమ్రాకు తగలకుండా కొలనులో పడి పోయినా ఫర్వాలేదు రమీ పూర్తవుతుంది. (3) ఒకవేళ రాయి కొలనులోనూ పడకపోతే తిరిగి రమీ చేయవలసి ఉంటుంది.

258వ అంశం: ముసలివారయినా, పిల్లలయినా, స్త్రీలయినా, వ్యాధిగ్రస్తులయినా సూర్యోదయానికి ముందు జమ్రె అఖబాకు రాళ్లు కొట్టరాదు. (తిర్మిజీ-సహీ)

గమనిక : సూర్యోదయానికి ముందు రమీ చేసినవారు సూర్యోదయం తర్వాత మళ్లీ రమీ చేయాలి.

259వ అంశం: ప్రతి జమ్రాకు వేర్వేరుగా ఏడు రాళ్లు కొట్టాలి. (నసాయి)

https://teluguislam.net

260వ అంశం: రాయి రువ్వినప్పుడు "అల్లాహు అక్బర్" అని అనటం మస్నూన్ (నసాయి)

261వ అంశం: జమ్రె అఖబాకు రాళ్ళు కొట్టే ముందు తల్బియా పలకటం ఆపేయాలి.

(నసాయి-సహీ)

262వ అంశం: గుప్పెట్లో ఏడురాళ్లు తీసుకొని అన్నిటితో ఒకేసారి కొట్టకూడదు. ఒకవేళ ఆ విధంగా కొట్టిన పక్షంలో మస్నూన్ పద్ధతి ననుసరించి మళ్లీ రమీ చేయాలి. ఒకవేళ అదీ వీలు కాకపోతే ఒక పశువుని ఖుర్బానీ చేయటం వాజిబ్.

263వ అంశం: మక్కా నగరం కుడివైపు, మినా స్థలం ఎడమవైపు ఉండే విధంగా నిలబడి రమీ చేయటం ముస్తహబ్ అభిలషణీయం.

(బుఖారీ)

264వ అంశం: జమ్రె అఖబాకు రాళ్లు కొట్టిన తర్వాత వెంటనే తిరిగి వచ్చేయాలి. అక్కడ ఆగ

https://teluguislam.net

కూడదు. దుఆ లు కూడా చేయకూడదు.
(నసాయి-సహీ)

265వ అంశం: జమ్రె ఊలా మరియు జమ్రె ఉస్తాకు రాళ్లు కొట్టిన తర్వాత కాస్త ప్రక్కకు జరిగి ఖిబ్లాకు అభిముఖంగా ఉండి దుఆ చేయటం మస్నూన్. (నసాయి-సహీ)

266వ అంశం: జమ్రాలకు రమీ చేయటంలో ఉద్దేశ్యం దేవుని ధ్యానం. ఆయన ఆరాధన.
(ఇబ్నెఖుజైమా)

267వ అంశం: రమీ కోసం ఉపయోగించే రాయి శనగ విత్తనం కంటే కాస్త పెద్దదిగా ఉండాలి.
(ముస్లిం)

268వ అంశం: శనగ విత్తనం కంటే చాలా పెద్ద రాళ్లు కొట్టకూడదు. (నసాయి-సహీ)

269వ అంశం: వాహనం మీద కూర్చొని రమీ చేయవచ్చు.
(నసాయి-సహీ)

https://teluguislam.net

270వ అంశం: ముజ్దలఫాలో ఉఖూఫ్ చేసిన తర్వాత మినాకు బయలుదేరే ముందు కేవలం జమ్రె అఖబాను కొట్టటం కోసం ముజ్దలఫా స్థలం నుంచి ఏడు రాళ్లు ఏరు కోవటం అభిలషణీయం. (నసాయి-సహీ)

గమనిక : తష్రీఖ్ దినాల్లో రమీ చేయటం కోసం రాళ్లు ఎక్కణ్ణుంచయినా తీసుకోవచ్చు.

271వ అంశం: పిల్లలు, వ్యాధిగ్రస్తులు, ముసలివారి తరపున ఇతరులు రమీ చేయవచ్చు. (ఇబ్నెమాజా జయీఫ్ 3038)

గమనికలు : (1) ఇతరుల తరపున రమీ చేసే వ్యక్తి ముందు తన రమీ చేసుకొని ఆ తర్వాత ఇతరుల రమీ చేయాలి. (2) మూడు జమ్రాలకూ రమీ చేసిన తర్వాతే ఇతరుల తరపున రమీ చేయాలన్న నియమం లేదు. ఒక జమ్రాకు ముందు తను రమీ చేసి ఆ తర్వాత దానికే

https://teluguislam.net

ఇతరుల తరఫున రమీ చేయవచ్చు. అలాగే రెండో, మూడో జమ్రాలకు కూడా రమీ చేయాలి.

రమీకు సంబంధించి సంప్రదాయ విరుద్ధమైన పనులు

1) తష్రీఖ్ దినాల్లో చేసే రమీ కోసం ముజ్దలఫాలో కంకర రాళ్లు ఏరుకోవటం
2) రమీ చేసే ముందు రాళ్లను కడగటం
3) ఏడు రాళ్లూ ఒకేసారి కొట్టటం
4) రమీ చేసేటప్పుడు "అల్లాహు అక్బర్" అని పలికిన తర్వాత رَغْمًا لِلشَّيْطَانِ وَرِضًا لِلرَّحْمَانِ اللّٰهُمَّ اجْعَلْ حَجًّا مَبْرُورًا. "రగిమన్ లిష్షయితాని వ రిజన్ లిర్రహ్మాని అల్లాహుమ్మజ్ అల్ హజ్జన్ మబ్‌రూరన్" అని పలకటం.
5) రమీ తాము చేయగలిగే వీలు ఉన్నప్పటికీ ఇతరుల చేత చేయించటం.
6) రమీ చేసేటప్పుడు షైతాన్‌కు రాళ్లు కొడుతున్నామని నమ్మటం.

https://teluguislam.net

7) (రాళ్లు కాకుండా) బండలు, చెప్పులతో రమీ చేయటం.

8) రమీ చేసేటప్పుడు షైతాన్‌ను తిట్టటం

9) రమీ చేయటానికి వెళ్ళేటప్పుడు దుఆలు, జిక్ర్‌లు చేయకుండా గోల చేస్తూ అరుస్తూ కేకలు పెడ్తూ వెళ్ళటం.

10) జమ్రె ఊలా, జమ్రె ఉస్తాకు రమీ చేసిన తర్వాత దుఆ చేయకపోవటం.

ఖుర్బానీకి సంబంధించిన విషయాలు

272వ అంశం: హజ్జె ఖిరాన్ మరియు హజ్జె తమత్తూ చేసేవారు తప్పకుండా ఖుర్బానీ చేయాలి. ఖుర్బానీ చేయలేకపోయినవారు హజ్ దినాల్లో మూడు మరియు ఇంటికి వెళ్ళిన తర్వాత ఏడు (మొత్తం పది) రోజులు ఉపవాసం ఉండాలి. (బుఖారీ)

గమనికలు : (1) హజ్జె ఇఫ్రాద్ (కేవలం హజ్ మాత్రమే) చేసేవారు ఖుర్బానీ ఇవ్వాల్సిన అవసరం లేదు. వారు ఖుర్బానీ ఇచ్చినా ఒకటే, ఇవ్వకపోయినా ఒకటే (2) హజ్ దినాల్లో పాటించవలసిన మూడు ఉపవాసాలు ఉమ్రా కోసం ఇహ్రామ్ దీక్ష బూనిన తర్వాత ఎప్పుడయినా పాటించవచ్చు. ఒకవేళ

https://teluguislam.net

పండుగకు ముందు పాటించటానికి వీలు కలిగితే తష్రీఖ్ దినాల్లో (అంటే జుల్‌హిజ్జా 11, 12, 13 తేదీల్లో) పాటించవచ్చు. సాధారణ పరిస్థితుల్లో మాత్రం హాజీ అయినా లేక మరెవరయినా తష్రీఖ్ దినాల్లో ఉపవాసం ఉండరాదు. (3) హజ్ నుండి ఇంటికి తిరిగి వెళ్ళిన తర్వాత మిగిలిన ఏడు ఉపవాసాలను నిరంతరంగానయినా పాటించవచ్చు లేక విడివిడిగానయినా పాటించవచ్చు. (4) ఖుర్బానీ ఇచ్చే స్తోమత లేనివారెవరయినా హజ్ కాలంలో వ్యాధి బారిన పడి మూడు ఉపవాసాలు కూడా ఉండలేకపోయిన పక్షంలో వారు ఇంటికెళ్ళిన తర్వాత పదిరోజుల ఉపవాసం పూర్తి చేయాలి. వాస్తవం అల్లాహ్‌కే బాగా తెలుసు.

273వ అంశం: మినాలో లేక మక్కాలో ఎక్కడయినా ఖుర్బానీ చేయవచ్చు. (అబూదావూద్-సహీ)

గమనిక : నష్ట పరిహారంగా చేయవలసిన ఖుర్బానీని కూడా మక్కా, మినాల బయట చేయ కూడదు.

274వ అంశం : జుల్‌హిజ్జా 10వ తేదీ ఉదయం నుంచి 13వ తేదీ సూర్యాస్తమయం వరకు మొత్తం

https://teluguislam.net

నాలుగు రోజులు ఖుర్బానీ చేయవచ్చు.
(బైహఖీ)

275వ అంశం: జుల్‌హిజ్జా 10వ తేదీన జమ్రె అఖబాకు రాళ్లు కొట్టిన తర్వాత ఖుర్బానీ చేయాలి. ఒకవేళ ఏవరయినా ఏదయినా కారణం చేత రాళ్లు కొట్టక ముందే ఖుర్బానీ చేసినా ఫర్వాలేదు. (ముస్లిం)

276వ అంశం: పశువుని జిబహ్ చేసినప్పుడు పాటించ వలసిన నియమాలు ఏమిటంటే కత్తిని పదును చేసి పెట్టాలి. అది పశువుకి కనబడకుండా దాచి పెట్టాలి. జిబహ్ చేసి నప్పుడు త్వరత్వరగా జిబహ్ చేసేయాలి.
(ఇబ్నెమాజా-సహీ)

277వ అంశం: ఖుర్బానీ చేసేటప్పుడు పశువు ముఖం ఖిబ్లా వైపు ఉంచటం అభిలషణీయం.
(ఇబ్నెఖుజైమా-సహీ)

278వ అంశం: ఖుర్బానీకు ముందు
"బిస్మిల్లాహి అల్లాహు అక్బర్ అల్లాహుమ్మ

https://teluguislam.net

إِنِّي وَجَّهْتُ وَجْهِيَ لِلَّذِي فَطَرَ السَّمٰوَاتِ وَالْأَرْضَ حَنِيفًا وَمَا أَنَا مِنَ الْمُشْرِكِينَ
إِنَّ صَلَاتِي وَنُسُكِي وَمَحْيَايَ وَمَمَاتِي لِلّٰهِ رَبِّ الْعَالَمِينَ لَا شَرِيكَ لَهُ وَبِذٰلِكَ أُمِرْتُ
وَأَنَا أَوَّلُ الْمُسْلِمِينَ بِسْمِ اللهِ اللهُ أَكْبَرُ اللّٰهُمَّ مِنْكَ وَلَكَ رَوَاهُ ابْنُ خُزَيْمَةَ (٢) (صحيح)

లక వ మిన్ క"

అని పలకటం మసూన్. (ఇబ్నెఖుజైమా-సహీ)

279వ అంశం: ఇతరుల చేత ఖుర్బానీ చేయించవచ్చు గాని తాను స్వయంగా చేసుకోవటం మేలు. (ముస్లిం)

280వ అంశం: స్తోమత ఉంటే ఒకటి కంటె ఎక్కువ పశువుల్ని కూడా ఖుర్బానీ ఇవ్వవచ్చని సున్నత్ ద్వారా రుజువు అవుతోంది.

281వ అంశం: తాము ఖుర్బానీ ఇచ్చిన జంతువు మాంసం తాము కూడా కొంత తినటం మసూన్. (ముస్లిం)

282వ అంశం: ఖుర్బానీ మాంసం మొత్తం వినియోగించుకోవాలన్న నియమం లేదు. (ముస్లిం)

283వ అంశం: ఖుర్బానీ కోసం బాగా బలిసి ఆరోగ్యవంతంగా ఉన్న పశువుని కొనాలి. (ఇబ్నెమాజా-సహీ)

284వ అంశం: ఖసీ చేయబడిన పశువుని ఖుర్బానీ ఇవ్వవచ్చు. (ఇబ్నెమాజా-సహీ)

https://teluguislam.net

285వ అంశం: ఇతరుల తరఫున ఖుర్బానీ చేయవచ్చు. వారు బ్రతికి ఉన్నా, చనిపోయిన వారైనా సరే! (ఇబ్నెమాజా-సహీ)

286వ అంశం: ఖుర్బానీ ఇవ్వకుండా దాని ఖరీదును దానం చేయటం సున్నత్ ద్వారా నిరాధారమైన విషయం.

287వ అంశం: ఖుర్బానీ పశువుకు కనీసం రెండుదంతా లయినా వచ్చి ఉండాలి:

288వ అంశం: రెండు దంతాల పశువు, పొట్టేలు ఎంత వెదికినా దొరకని పక్షంలో మేకపోతునయినా ఖుర్బానీ చేయవచ్చు.

తల గొరిగించుకోవటం, శిరోజాలు కత్తిరించుకోవటం గురించి

289వ అంశం: జుల్‌హిజ్జా 10వ తేదీన ఖుర్బానీ చేసిన తర్వాత తలగొరిగించటం లేక తల వెంట్రుకల్ని కత్తిరించుకోవటం వాజిబ్ (తప్పనిసరి). (ముస్లిం)

290వ అంశం: తలలో ముందు కుడి భాగాన్ని గొరి

https://teluguislam.net

గించటం, తర్వాత ఎడమ భాగాన్ని గొరి
గించటం మంచిది. (ముస్లిం)

గమనిక : తలగొరిగించటం, వెంట్రుకలు కత్తిరించు
కోవటం రెండూ చేయని పక్షంలో (మక్కా
లేక మినాలో) ఒక పశువుని ఖుర్బానీ
ఇవ్వటం వాజిబ్.

291వ అంశం: ఏదయినా కారణం చేతనో లేక పొరపాటు
వల్లనో లేక తెలియకనో ఖుర్బానీకు ముందే
క్షౌరం చేయించుకున్నా ఫర్వాలేదు.
(ముస్లిం)

292వ అంశం: స్త్రీలు తమ జడలో నుంచి అంగుళం
పొడవు వెంట్రుకల్ని తాము స్వయంగా
కత్తిరించుకోవాలి లేదా మహ్రమ్ పురుషుల
చేత కత్తిరించుకోవాలి.(అబూదావూద్-సహీ)

గమనిక : వెంట్రుకలు కత్తిరించుకున్నప్పుడు కూడా
స్త్రీలు పరదాను నిర్లక్ష్యం చేయకూడదు.

293వ అంశం: తలలోని వివిధ చోట్ల నుంచి కొన్ని కొన్ని
వెంట్రుకలు కత్తిరించుకొని ఇహ్రామ్ దీక్షను

https://teluguislam.net

విరమించటానికి సున్నత్‌లో ఆధారం లేదు.

294వ అంశం: హలఖ్ లేక తఖ్సీర్ చేయించుకున్నప్పుడు ఖిబ్లాకు అభిముఖంగా కూర్చోవాలన్నట్లు సున్నత్‌లో నియమాలేవీ లేవు.

295వ అంశం: తలలో కొంత భాగం గొరిగించుకొని మిగతాది వదిలేయటం చేయరాదు. (ముస్లిం)

296వ అంశం: ఏ స్త్రీ లేక పురుషుడయినా సయీ చేసిన తర్వాత శిరోజాలు కత్తిరించుకోవటం మర్చిపోతే గుర్తొచ్చినప్పుడు కత్తిరించుకోవాలి. వెంట్రుకలు కత్తిరించుకున్న తర్వాతే ఇహ్రామ్ దీక్షను విరమించాలి. ఇలాంటి స్థితిలో ఎలాంటి బలిగాని లేక ఫిద్‌యా గాని ఇవ్వాల్సిన అవసరం ఉండదు. (హాకిమ్, దారెఖుత్నీ)

297వ అంశం: ఏ స్త్రీ లేక పురుషుడయినా శిరోజాలు కత్తిరించుకోకుండా మర్చిపోయి ఇహ్రామ్ దీక్షను విరమిస్తే వారు గుర్తొచ్చిన వెంటనే

https://teluguislam.net

మళ్ళీ ఇహ్రామ్ దీక్షబూని శిరోజాలు కత్తిరించుకొని ఇహ్రామ్ దీక్ష విరమించాలి. ఇలాంటి స్థితిలో కూడా ఎలాంటి బలిగాని ఫిద్‌యాగాని ఇవ్వాల్సిన అవసరం లేదు.
(హాకిమ్, దారెఖుత్నీ)

298వ అంశం: వెంట్రుకలు కత్తిరించుకోవటం కన్నా, తల గొరిగించుకోవటం ఉత్తమం. (ముస్లిం)

299వ అంశం: క్షౌరం చేయించుకున్న తర్వాత గోళ్లు కత్తిరించుకోవటం అభిలషణీయం.
(ఫిక్‌హుస్సున్నహ్)

300వ అంశం: హలఖ్ లేక తఖ్‌సీర్ చేసుకున్న తర్వాత ముహ్రిమ్ కొరకు ఒక్క భార్యతో సంభోగించటం తప్ప ఇహ్రామ్ దీక్ష బూనటం వల్ల నిషిద్ధమైన విషయాలన్నీ సమ్మతమైపోతాయి. ఉదా:- సుగంధ ద్రవ్యాలు పూసుకోవటం, కుట్టు వస్త్రాలు ధరించటం, వేటాడటం మొదలగునవి.
(ముస్లిం)

https://teluguislam.net

తవాఫె జియారత్

301వ అంశం: జుల్‌హిజ్జా 10వ తేదీన ఖుర్బానీ చేసిన తర్వాత మక్కా వెళ్ళి తవాఫె జియారత్ (లేక తవాఫె ఇఫాజా) చేయటం ఫర్జ్. (ముస్లిం)

302వ అంశం: తవాఫె జియారత్ తర్వాత జమ్‌జమ్ జలం సేవించటం అభిలషణీయం. (ముస్లిం)

గమనిక: (1) ఏదయినా షరీఅత్‌పరమైన కారణం చేత జుల్‌హిజ్జా 10వ తేదీనాడు తవాఫె జియారత్ చేయలేకపోతే 11, 12, 13 తేదీ వరకూ ఏరోజైనా చేసుకోవచ్చు. ఈ ఆలస్యానికి ఎలాంటి ఫిద్‌యా గాని బలిగాని ఇవ్వాల్సిన అవసరం లేదు. (2) తవాఫె జియారత్ చేయటంలో ఆలస్యమైన పక్షంలో 12, 13 తేదీల్లో తవాఫె జియారత్, తవాఫె విదా రెండింటి సంకల్పంతో ఒకే తవాఫ్ చేసినా సరిపోతుంది. ఇన్షాఅల్లాహ్. (3) తవాఫె జియారత్ హజ్‌లోని విధి అంశం. కనుక దాన్ని నెరవేర్చకపోతే

https://teluguislam.net

అందుకు పరిహారం గాని బలి లేక ఫిద్‌యా గాని చెల్లించినా సరిపోదు. (4) బహిష్టు స్త్రీ తవాఫె జియారత్ చేయకుండా తిరిగొచ్చిన తర్వాత చేస్తానన్న ఉద్దేశ్యంతో తాయెఫ్, జద్దా లేక రియాద్‌కు వెళ్ళిపోరాదు.

303వ అంశం: తవాఫె జియారత్ తర్వాత ఇహ్రామ్ దీక్షకు సంబంధించిన ఆంక్షలన్నీ తొలగిపోతాయి. చివరికి భార్యతో సంభోగించటం కూడా ధర్మసమ్మతమైపోతుంది.

304వ అంశం: తవాఫె జియారత్‌లో రమ్ల్ చేయటం సమంజసం కాదు. (ఇబ్నెఖుజైమా-సహీ)

305వ అంశం: జుల్‌హిజ్జా 10వ తేదీన జమ్రె అఖబాకు రాళ్ళు కొట్టేముందు తవాఫె జియారత్ చేసుకోవచ్చు. (ముస్లిం)

306వ అంశం: జుల్‌హిజ్జా 8వ తేదీన మినాకు వెళ్ళే ముందు తవాఫె జియారత్ చేయటం సున్నత్ ద్వారా నిరాధారమైనది.

307వ అంశం: తవాఫె జియారత్ తర్వాత తిరిగి వచ్చి ఆ

https://teluguislam.net

రోజు రాత్రి మినాలో గడపటం వాజిబ్.
(అబూదావూద్-సహీ)

గమనిక : ఆ రాత్రిపూట గనక మినాకు బయట ఉంటే ఒక పశువుని బలి ఇవ్వాల్సి ఉంటుంది.

తష్రీఖ్ దినాలు జుల్‌హిజ్జా 11, 12, 13 తేదీలకు సంబంధించిన విషయాలు

308వ అంశం: తవాఫె ఇఫాజా చేసిన తర్వాత మినాకు తిరిగి వెళ్ళటం అవశ్యం.(అబూదావూద్-సహీ)

309వ అంశం: పుణ్యం రీత్యా తష్రీఖ్ దినాలు సంవత్సరం లోని ఇతర దినాలన్నిటి కంటే ఎంతో మేలైనవి. (అబూదావూద్-సహీ)

310వ అంశం: తష్రీఖ్ దినాలకు సంబంధించిన రాత్రులన్నీ మినాలో గడపటం వాజిబ్.
(అబూదావూద్-సహీ)

311వ అంశం: తష్రీఖ్ దినాల్లో ప్రతి రోజూ సూర్యుడు నెత్తి నుండి వాలిన తర్వాత (వరుసగా) మూడు జమ్రాలకూ (జమ్రె ఊలా, జమ్రె ఉస్తా, జమ్రె అఖబాలకు) కంకరరాళ్లు కొట్టటం వాజిబ్.
(అబూదావూద్-సహీ)

https://teluguislam.net

312వ అంశం: జమ్రె ఊలా, జమ్రె ఉస్తాలకు రాళ్లు కొట్టిన తర్వాత కాస్త పక్కకు తొలగి ఖిబ్లాకు అభిముఖంగా నిలబడి దుఆ చేయటం మస్నూన్. (అబూదావూద్)

గమనికలు: ఎవరైనా జుల్‌హిజ్జా 11, 12, 13 తేదీల వరకు (మూడు రోజులు) మినాలో ఉండదలచు కోకపోతే 11, 12 తేదీల వరకు (రెండు రోజులు) ఉండి తిరిగి రావచ్చు. (2) జుల్‌హిజ్జా 12వ తేదీనాడు మినా నుండి తిరిగి వెళ్ళాలనుకునే యాత్రికులు సూర్యాస్తమయం కంటే ముందు మినా నుండి బయలుదేరి వెళ్ళిపోవాలి. ఒకవేళ సూర్యుడు అస్తమించి 13వ తేదీ రాత్రి మొదలయినట్లయితే ఆ రోజు తప్పనిసరిగా మినాలో ఉండి జమ్రాలకు రాళ్ళు కొట్టి వెళ్ళాలి. (3) తష్‌రీఖ్ దినాల్లో సూర్యుడు నెత్తి నుండి వాలక ముందు రమీ చేసినట్లయితే ఆ రమీని తిరిగి చేయవలసి ఉంటుంది లేదా దానికి బదులు ఒక పశువుని ఖుర్బానీ చేయవలసి ఉంటుంది. (4) మూడు జమ్రాలకు వరుసగా రాళ్లు కొట్టటం వాజిబ్.

https://teluguislam.net

ఒకవేళ వరుసక్రమం మారిపోతే సరైన వరుస క్రమం ప్రకారం మళ్లీ రమీ చేయాలి లేదా దానికి బదులు ఒక పశువుని ఖుర్బానీ చేయాలి. (5) షరీఅత్ పరమైన కారణమేదీ లేకుండా తష్రీఖ్ దినాలకు సంబంధించిన రాత్రిపూట మినాలో గడపకపోతే బలి ఇవ్వటం వాజిబ్ అవుతుంది.

313వ అంశం: గత్యంతరం లేని కొన్ని ముఖ్య పరిస్థితుల్లో తష్రీఖ్ దినాలకు సంబంధించిన రాత్రులు మక్కాలో గడపటానికి వీలుంది. (ముస్లిం)

314వ అంశం: తష్రీఖ్ దినాల్లో మినాలో ఉన్నప్పుడు దేవుణ్ణి అత్యధికంగా స్మరిస్తూ ఉండాలి. (ముస్లిం, ముస్నదె అహ్మద్)

315వ అంశం: జుల్‌హిజ్జా 12వ తేదీన మినా నుండి తిరిగి వెళ్ళాలనుకున్నప్పుడు 13వ తేదీనాటి రమీ కూడా అదే రోజు చేయటం సున్నత్ ద్వారా నిరాధారమైన విషయం.

316వ అంశం: తవాఫె విదా చేసిన తర్వాత రమీ చేయటం సున్నత్ ద్వారా నిరాధారమైన విషయం.

https://teluguislam.net

317వ అంశం : తష్రీఖ్ దినాల్లో ప్రతిరోజూ నఫిల్ తవాఫులు చేయటం అభిలషనీయం. (బైహఖీ-సహీ)

318వ అంశం: తష్రీఖ్ దినాల్లో నమాజులన్నీ ఖైఫ్ మస్జిదులో చేయటం అభిలషనీయం.
(తబ్రానీ-సహీ)

319వ అంశం: తమత్తూ లేక ఖిరాన్ హజ్ చేసే యాత్రికుడు ఖుర్బానీ చేయలేకపోతే అతను తష్రీఖ్ దినాల్లో ఉపవాసాలు ఉండవచ్చు.(బుఖారీ)

తవాఫె విదా వివరాలు

320వ అంశం: హజ్ యాత్ర పూర్తి చేసుకున్న తర్వాత మక్కా నుండి వెడలే ముందు తవాఫె విదా చేయటం వాజిబ్.

గమనికలు: (1) తవాఫె విదా చేయకపోతే బలి ఇవ్వవలసి ఉంటుంది. (2) జుల్‌హిజ్జా 12వ తేదీన తవాఫె విదా చేసిన తర్వాత మినా వెళ్ళి రమీ చేయటం సమంజసం కాదు. (3) జిద్దా లేక తాయెఫ్ వాసులు రద్దీ తగ్గిన తర్వాత తిరిగి వచ్చి తవాఫె విదా చేద్దామనే సంకల్పంతో తమ తమ ప్రాంతాలకు

https://teluguislam.net

వెళ్ళిపోవటం తగదు. అలా వెళ్ళిపోయిన పక్షంలో ఒక పశువుని బలి ఇవ్వటం వాజిబ్ అవుతుంది. (4) మక్కా నుండి బయలుదేరి వెళ్ళిపోవాలనుకున్నప్పుడే తవాఫె విదా చేయాలి. రాత్రి తవాఫె విదా చేసి (మర్నాడు) పగలు ప్రయాణం మొదలెట్టటం సమంజసం కాదు. (5) ఉమ్రా పూర్తి చేసిన తర్వాత తవాఫె విదా చేయటం వాజిబ్ కాదు, ముస్తహబ్ (అభిలషనీయం) మాత్రమే. (6) మక్కాలోని స్థానికులు తవాఫెవిదా చేయవలసిన అవసరం లేదు.

321వ అంశం: బహిష్టు స్త్రీకి దైవప్రవక్త(సల్లం) తవాఫె విదా చేయకుండానే మక్కా నుండి బయలుదేరి వెళ్ళిపోవటానికి అనుమతించారు. (ముస్లిం)

322వ అంశం: తవాఫె విదా చేసిన తర్వాత వెనక్కి నడుస్తూ మస్జిదె హరామ్ నుండి బయటికి రావటం సున్నత్ ద్వారా నిరాధారమైన విషయం.

స్త్రీల హజ్ యాత్ర

323వ అంశం: స్త్రీ స్వతహాగా ధనికురాలయితే ఆమె హజ్ చేయటం విధి. లేకపోతే లేదు.

(అబూదావూద్, తబ్రానీ, ముస్లిం, దారెఖుత్నీ)

https://teluguislam.net

324వ అంశం: స్త్రీల మీద హజ్ విధింపు కోసం ఆర్థిక స్తోమతతో బాటు మహ్రమ్ పురుషుడు వెంట ఉండటం కూడా అవసరం.

(ముస్లిం, ఫిక్‌హుస్సున్నహ్)

325వ అంశం: స్త్రీ తనకు మహ్రమ్ కాని పురుషుణ్ణి మహ్రమ్‌గా చేసుకొని అతని వెంట హజ్ చేయటం సున్నత్ ద్వారా నిరాధారమైన విషయం.

326వ అంశం: భర్త చనిపోయిన స్త్రీ ఇద్దత్ కాలంలో హజ్ యాత్ర చేయరాదు.

(ముఅత్తా ఇమామ్‌మాలిక్)

327వ అంశం: స్త్రీ మహ్రమ్ పురుషుడు వెంట లేకుండా హజ్ యాత్రకు వెళ్ళే మహిళా బృందాల్లో పాల్గొని హజ్ ప్రయాణం చేయటం సున్నత్ ద్వారా నిరాధారమైన విషయం.

328వ అంశం: స్త్రీలకు హజ్ చేయటం వల్ల జిహాద్ చేసినంత పుణ్యం లభిస్తుంది.

(బుఖారీ, తబ్రానీ)

https://teluguislam.net

329వ అంశం: హజ్ లేక ఉమ్రాకు వెళ్ళే స్త్రీలు ఇహ్రామ్ దీక్ష బూనటం కోసం బహిష్టు లేక పురిటిరక్త స్రావానికి లోనై ఉన్నప్పుడు కూడా గుసుల్ చేయాలి. వ్యాధికి గురయ్యే ప్రమాదముంటే తప్ప. (ముస్లిం)

330వ అంశం: బహిష్టు స్థితిలో ఉండే స్త్రీ ఒక్క తవాఫ్ తప్ప మిగతా కార్యాలన్నీ నెరవేర్చగలదు. (ముస్లిం)

331వ అంశం: స్త్రీలు ఇహ్రామ్ స్థితిలో శిరోజాలను కట్టు కోవటం లేక ఇహ్రామ్ కోసం ప్రత్యేకమైన దుస్తులు కుట్టించుకోవటం సున్నత్ ద్వారా నిరాధారమైన విషయం.

332వ అంశం: ఇహ్రామ్ స్థితిలో కూడా స్త్రీలు వీలైనంత మేరకు పరదా పాటించాలి. (ముస్నదె అహ్మద్, అబూదావూద్, ఇబ్నె మాజా సహీ)

333వ అంశం: తవాఫె ఖుదూమ్‌లో స్త్రీలు రమ్ల్ చేయుటం సున్నత్ ద్వారా నిరాధారమైన విషయం.

https://teluguislam.net

334వ అంశం: శిరోజాలన్నీ కత్తిరించుకోవటం, తల గొరిగించు కోవటం స్త్రీలకు తగదు. వారు కేవలం ఒక అంగుళం వెంట్రుకలు కత్తి రించుకుంటే చాలు.

(అబూదావూద్)

335వ అంశం: హజ్ యాత్రికులైన బహిష్టు స్త్రీలకు తవాఫె విదా చేయకుండా ఉండటానికి అనుమతి ఉంది. (ముస్లిం)

336వ అంశం: భర్త అనుమతి లేకుండా స్త్రీ నఫిల్ హజ్ చేయరాదు. (దారెఖుత్నీ)

పిల్లల హజ్

337వ అంశం: పిల్లల చేత హజ్ చేయించాలి. దాని వల్ల పిల్లలకు మాత్రమే కాకుండా వారిని హజ్ చేయించిన తల్లిదండ్రులకు కూడా పుణ్యం ప్రాప్తిస్తుంది. (ముస్లిం)

గమనికలు: (1) మీఖాత్ చేరుకున్న తర్వాత పిల్లవాడి సంరక్షకుడు "నేను ఇతన్ని ముహ్రిమ్ గావిస్తున్నాను" అంటూ

https://teluguislam.net

అతని తరఫున తను సంకల్పం చేసుకోవాలి. (2) పిల్లవాడు గనుక ప్రాజ్ఞుడైతే అతనికి ఇహ్రామ్‌కు సంబంధించిన వస్త్రాలు తొడిగించాలి. ఒకవేళ అతను మరీ చిన్నపిల్లవాడు గాని, పాలు తాగే పసివాడుగాని అయి వుంటే అతని ఒంటి మీదున్న కుట్టు వస్త్రాలు విప్పి అతన్ని ఒక వస్త్రంలో చుట్టేయాలి. అదే అతనికి ఇహ్రామ్ అవుతుంది. (3) అవసరమైనప్పుడు పిల్లవాడికి ప్లాస్టిక్ నిక్కరుగాని పెంపరు గాని తొడిగించ వచ్చు. (4) పిల్లవాడి తరఫు నుండి అతని సంరక్షకుల్లో ఎవరో ఒకరు తల్బియా పఠించాలి. (5) పిల్లవాడ్ని ఎత్తుకొని తవాఫ్ లేక సయీ చేస్తే ఏకకాలంలోనే ఎత్తుకున్న వాడి, ఎత్తుకోబడిన వాడి సయీ లేక తవాఫ్ పూర్తవుతుంది. (6) తవాఫ్ అయిపోయిన తర్వాత ప్రాజ్ఞుడైన పిల్లవాడి చేత మఖామె ఇబ్రాహీమ్ వద్ద రెండు రకాతుల నమాజ్ చేయించాలి. (7) తవాఫ్ తర్వాత తమతో బాటు పిల్లవాడికి కూడా జమ్‌జమ్ నీరు త్రాగించాలి. (8) సయీ తర్వాత పిల్లవాడికి హలఖ్ లేక ఖసర్ చేయించాలి. (9) హజ్ దినాల్లో పిల్లవాడి సంరక్షకుడు పిల్లవాడి తరఫున రమీ చేయాలి. (10) ప్రతి పిల్లవాడి తరఫున వేర్వేరు ఖుర్బానీలు చేయాలి.

338వ అంశం: పిల్లవాడు గనక ఇహ్రామ్ దీక్షకు విరుద్ధమైన

https://teluguislam.net

పని గాని లేక మరేదయినా తప్పు చేస్తే అందుకు ఫిద్‌యా గాని బలిగాని ఇవ్వాల్సిన అవసరం లేదు. (అబూదావూద్-సహీ)

339వ అంశం: బాల్యంలో హజ్ చేసిన పిల్లవాడు పెద్దయిన తర్వాత హజ్ విధి అయినప్పుడు మళ్ళీ హజ్ చేయాలి. (త(బ్రానీ ఫిక్‌హుస్సున్నహ్)

ఇతరుల తరఫున హజ్ యాత్ర చేయటం

బ్రతికున్న మనిషి తరఫున హజ్ చేయటం

340వ అంశం: స్తోమత ఉన్నప్పటికీ వృద్ధాప్యం, బలహీనత, పక్షవాతం, శాశ్వత రోగం మొదలగు కారణాల వల్ల హజ్ చేయలేనివాడు హజ్ విధిని నెరవేర్చిన వ్యక్తి చేత తన తరఫున హజ్ చేయిస్తే అతని హజ్ నెరవేరుతుంది. దీనిని 'హజ్జెబదల్' అని అంటారు. (ముస్లిం, అబూదావూద్)

341వ అంశం: ఎవరైనా తన డబ్బుతో బతికున్న వేరొకని తరఫున నఫిల్ హజ్ చేస్తే హజ్ చేసిన వాడికి, ఎవరి తరఫున చేయబడిందో

https://teluguislam.net

అతనికి - ఇద్దరికీ పుణ్యం లభిస్తుంది.
(ఇన్షాఅల్లాహ్) (ముస్లిం, అబూదావూద్)

గమనిక: ఏ కారణం లేక వ్యాధి మూలంగా హజ్జె బదల్ చేయబడుతుందో ఆ కారణం లేక వ్యాధి తాత్కాలికమైనదైతే అది దూరమైన తర్వాత స్తోమత ఉన్న పక్షంలో తను స్వయంగా హజ్ చేయాలి.

342వ అంశం: స్త్రీ పురుషుని తరఫున హజ్జెబదల్ చేయ వచ్చు.
(ముస్లిం, అబూదావూద్)

342వ అంశం: స్తోమత కలిగివుండి ఆరోగ్యంతో బ్రతికున్న వారి తరఫున హజ్జె బదల్ చేయటం సున్నత్ ద్వారా నిరాధారమైన విషయం.

344వ అంశం: హజ్జె బదల్ యాత్రలో మీఖాత్ కు చేరుకున్నాక ఇహ్రామ్ దీక్షబూనేటప్పుడు హజ్ చేయిస్తున్న వ్యక్తి పేరును ప్రస్తావించాలి. ఒకవేళ గుర్తు లేకపోయినా దానివల్ల హజ్ యాత్రకు ఎలాంటి లోటు రాదు. (ముస్లిం)

https://teluguislam.net

345వ అంశం: వేరొకరి తరఫున ఉమ్రా లేక హజ్ చేస్తాననే సంకల్పంతో ఇహ్రామ్ దీక్ష బూనిన తర్వాత ఇక ఆ ఉమ్రా లేక హజ్‌ను ఇంకొకరి పేరు మీద చేయరాదు. (ముస్లిం, అబూదావూద్)

346వ అంశం: హజ్ మాత్రమే కాకుండా ఉమ్రా కూడా వేరొకని తరఫున చేయవచ్చు దాని పుణ్యం కూడా ఉమ్రా చేసేవాడికి, ఎవరి తరఫున చేయ బడుతుందో వారికి, ఇద్దరికీ లభి స్తుంది. ఇన్షాఅల్లాహ్. (నసాయి-సహీ)

గమనిక : ఇతరుల తరఫున హజ్ లేక ఉమ్రా చేయ వలసి ఉన్నప్పుడు ఏకకాలంలో కేవలం ఒక వ్యక్తి తరఫున మాత్రమే హజ్ లేక ఉమ్రా కోసం సంకల్పించుకోవాలి.

మృతుల తరఫున హజ్ చేయటం

347వ అంశం: హజ్ చేస్తానని మొక్కుకున్న వ్యక్తి ఆ మొక్కును తీర్చకుండా చనిపోయిన పక్షంలో అతని వారసులు అతని తరఫున హజ్ చేసినట్లయితే అతని మొక్కు

తీరిపోతుంది. చనిపోయిన వ్యక్తి వారికి తన తరఫున హజ్ చేయమని ఆదేశించి ఉన్నా లేకపోయినా సరే; (బుఖారీ, నసాయి)

348వ అంశం: హజ్ చేసే ఆర్థిక స్తోమత ఉన్న వ్యక్తి హజ్ చేయకుండా చనిపోయిన పక్షంలో అతని వారసులు అతను విడిచిపెట్టిన ధనంతో హజ్ చేస్తే అతని హజ్ విధి నెరవేరి నట్లవుతుంది. దానికి సంబంధించి మరణానికి ముందు అతను ఆజ్ఞాపించి ఉన్నా లేకపోయినా సరే. (బుఖారీ, నసాయి)

349వ అంశం: పురుషుడు స్త్రీ తరఫున హజ్ చేయగలడు. (బుఖారీ, నసాయి)

350వ అంశం: ఎవరైనా తమ డబ్బుతో చనిపోయిన వేరొకని తరఫున హజ్ లేక ఉమ్రా చేస్తే చేసిన వారికి, ఎవరి తరఫున ఆ హజ్ లేక ఉమ్రా చేయబడిందో వారికి - ఇరువురికి పుణ్యం ప్రాప్తిస్తుంది. ఇన్షాఅల్లాహ్ (బుఖారీ, నసాయి)

https://teluguislam.net

اَلْاَدْعِيَةُ مِنَ الْكِتَابِ وَ السُّنَّةِ

قرآن مجید اور حدیث شریف کی دعائیں

మస్నూన్ దుఆలు

దివ్యఖుర్‌ఆన్ మరియు దైవప్రవక్త హదీసుల్లో ఉన్న ప్రార్థనలు

١ - ((رَبَّنَا ظَلَمْنَا أَنْفُسَنَا وَ إِنْ لَّمْ تَغْفِرْلَنَا وَ تَرْحَمْنَا لَنَكُوْنَنَّ مِنَ الْخٰسِرِيْنَ ٥))

1) "రబ్బనా జలమ్‌నా అన్‌ఫుసనా వ ఇల్లమ్ తగ్‌ఫిర్‌లనా వ తర్‌హమ్‌నా లనకూనన్న మినల్ ఖాసిరీన్".

ప్రభూ! మాకు మేము అన్యాయం చేసుకున్నాము. నీవు గనక మమ్మల్ని మన్నించకపోతే, కనికరించకపోతే మేము నిశ్చయంగా సర్వనాశనం అయిపోతాము.

(అఅ్రాఫ్ సూరా23వ సూక్తి)

رَبَّنَا آتِنَا فِي الدُّنْيَا حَسَنَةً وَّفِي الْآخِرَةِ حَسَنَةً وَّقِنَا عَذَابَ النَّارِ (سورة البقرة)

2) "రబ్బనా ఆతినా ఫిద్దున్‌యా హసనతన్ వఫిల్ ఆఖిరతి హసనతన్ వఖినా అజాబన్నార్"

మా ప్రభూ! ఇహలోకంలోనూ, పరలోకంలోనూ మాకు మంచిని ప్రసాదించు.

(బఖరాసూరా 201వ సూక్తి)

https://teluguislam.net

٣- ((رَبَّنَا اصْرِفْ عَنَّا عَذَابَ جَهَنَّمَ إِنَّ عَذَابَهَا كَانَ غَرَامًا ۝ إِنَّهَا سَاءَتْ مُسْتَقَرًّا وَّ مُقَامًا

3) "రబ్బనస్‌రిఫ్ అన్నా అజాబ జహన్నమ ఇన్న అజాబహా కాన గరామా ఇన్నహా సాఅత్ ముస్తఖర్రం వ్వ ముఖామా"

మా ప్రభూ! నరకయాతన నుండి మమ్మల్ని కాపాడు, దాని శిక్ష ప్రాణాంతకమైనది, అది ఎంతో చెడు ప్రదేశం, ఎంతో చెడు నివాసం.

(ఫుర్ఖాన్ సూరా 65-66 సూక్తులు)

٤- ((رَبَّنَا هَبْ لَنَا مِنْ أَزْوَاجِنَا وَ ذُرِّيَّتِنَا قُرَّةَ أَعْيُنٍ وَّاجْعَلْنَا لِلْمُتَّقِيْنَ إِمَامًا ۝))

4) "రబ్బనా హాబ్‌లనా మిన్ అజ్‌వాజినా వ జుర్రియ్యాతినా ఖుర్రత ఆయునిం వ్వజ్‌అల్‌నా లిల్‌ముత్తఖీన ఇమామా"

మా ప్రభూ! మాకు మా భార్యల ద్వారానూ మా సంతానం ద్వారానూ కన్నుల చల్లదనాన్ని ప్రసాదించు, మమ్మల్ని భయభక్తులు కలవారికి ఇమాములుగా చేయి.

(ఫుర్ఖాన్ సూరా 74వ సూక్తి)

٥- ((رَبَّنَا لَا تُزِغْ قُلُوْبَنَا بَعْدَ إِذْ هَدَيْتَنَا وَ هَبْ لَنَا مِنْ لَّدُنْكَ رَحْمَةً إِنَّكَ أَنْتَ الْوَهَّابُ ۝)) (٨:٣)

5) "రబ్బనా లాతుజిగ్ ఖులూబనా బాద ఇజ్

హదైతనా వ హబ్ లనా మిల్లదున్‌క రహ్మతన్ ఇన్నక అంతల్ వహ్హాబ్".

ప్రభూ! నీవు మాకు సరైన మార్గం చూపావు. ఇక మా మనస్సులను వక్రమార్గం వైపుకు మళ్ళించకు. నీ కారుణ్యనిధి నుండి మాకు కారుణ్యాన్ని ప్రసాదించు. నిజమైన దాతవు నీవే.

(ఆలి ఇమ్రాన్ 8వ సూక్తి)

٦- ((رَبَّنَا اغْفِرْلَنَا وَ لِإِخْوَانِنَا الَّذِيْنَ سَبَقُوْنَا بِالْإِيْمَانِ وَ لَا تَجْعَلْ فِيْ قُلُوْبِنَا غِلًا لِّلَّذِيْنَ آمَنُوْا رَبَّنَا إِنَّكَ رَءُوْفٌ رَّحِيْمٌ ٥)) (٥٩:١٠)

6) "రబ్బనగ్ఫిర్ లనా వలి ఇఖ్వానినల్లజీన సబఖూనా బిల్ ఈమాని వలా తజ్అల్ ఫీ ఖులూబినా గిల్లల్లిల్లజీన ఆమనూ రబ్బనా ఇన్నక రవూ ఫుర్రహీమ్".

ఓ ప్రభూ! మమ్మల్నీ, మాకు పూర్వం విశ్వసించిన మా సోదరులందరినీ క్షమించు. మా హృదయాలలో విశ్వాసుల పట్ల ఎలాంటి ద్వేషాన్ని కలిగించకు. మా ప్రభూ! నీవు చాలా కనికరించేవాడవు. కరుణా మయుడవూను. *(హశ్రసూరా 10వ సూక్తి)*

https://teluguislam.net

٧- ((رَبَّنَا آتِنَا مِنْ لَدُنْكَ رَحْمَةً وَ هَيِّئْ لَنَا مِنْ أَمْرِنَا رَشَدًا ٥)) (١٨:١٠)

7) "రబ్బనా ఆతినా మిల్లదున్‌క రహ్మతన్ వ హయ్యి లనా మిన్ అమ్రినా రషదా"

ప్రభూ! నీ ప్రత్యేక కారుణ్యాన్ని మాకు ప్రసాదించు. మా వ్యవహారాన్ని చక్కబెట్టు.

(కహఫ్‌సూరా 10వ సూక్తి)

٨- ((رَبَّنَا أَتْمِمْ لَنَا نُورَنَا وَ اغْفِرْلَنَا إِنَّكَ عَلَى كُلِّ شَيْءٍ قَدِيرٌ ٥)) (٦٦:٨)

8) "రబ్బనా అత్‌మిమ్ లనా నూరనా వగ్ఫిర్‌లనా ఇన్నక అలాకుల్లి షైయిన్ ఖదీర్".

ప్రభూ! మా కాంతిని మా కొరకు పరిపూర్ణం చెయ్యి. మమ్మల్ని మన్నించు. నీవు ప్రతిదానిపై అధికారం కలవాడవు. *(తహ్రీమ్ సూరా 8వ సూక్తి)*

٩- (((رَبِّ اجْعَلْنِي مُقِيمَ الصَّلَاةِ وَ مِنْ ذُرِّيَّتِي رَبَّنَا وَ تَقَبَّلْ دُعَاءِ ٥ رَبَّنَا

9) "రబ్బిజ్‌అల్‌నీ ముఖీమస్సలాతి వమిన్ జుర్రియ్యతీ రబ్బనా వతఖబ్బల్ దుఆ రబ్బనగ్ఫిర్‌లీ వలివాలిదయ్యి వలిల్ మూమినీన యౌమ యఖూముల్ హిసాబ్"

ప్రభూ! నన్ను నమాజును స్థాపించేవాడుగా చెయ్యి. నా సంతతిలో కూడా (ఈ పని చేసేవాళ్ళను లేపు).

https://teluguislam.net

ప్రభూ! నా ప్రార్థనను స్వీకరించు. ప్రభూ! నన్నూ, నా తల్లిదండ్రులనూ విశ్వసించే వారందరినీ లెక్క ఖరారు అయ్యే రోజున క్షమించు.

(ఇబ్రాహీమ్ సూరా 40-41 సూక్తులు)

